Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఆగస్టు 07, 2026 | సంపుటి - 20 | సంచిక 310 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## విద్య వ్యాపార వస్తువుగా మారింది


**ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు**

**నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు**

**క్యా బోల్తీ పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు**

**ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం**

**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**




ముంబై : కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. 2లో



# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

**నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక**

**రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు**

**బొగ్గు రాకపై డిప్యూటీ సిఎం భట్టి ఆనందం**

మంచిర్యాల : సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. తరువాయి 2లో

## 1.05కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్ : తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ ప్రక్రియ మొదలవుతుంది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల తరువాయి 2లో

## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం



**రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయిచారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2లో



## వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

**మతపరమైన కమిటీలకు అధికారం లేదు**

**మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు**

భోపాల్ : మసీదు కమిటీ ఫత్వాపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహాన్ని రద్దు చేసే అధికారం ఏ మతపరమైన సంస్థలు, కమిటీలు, లేదా సెమినరీలకు లేదని స్పష్టం చేసింది. కేవలం మసీదు కమిటీ జారీ చేసిన ఫత్వా ఆధారంగా వివాహ బంధం రద్దు అయినట్లు పరిగణించలేమని తేల్చిచెప్పింది. చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి రాజ్యాంగబద్ధమైన ఫ్యామిలీ కోర్టుల ద్వారానే విడాకులు పొందాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ వివేక్ జైన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భోపాల్ 'దారుల్-దఫా మసాజిద్ కమిటీ' జారీ చేసిన ఫత్వా ఆధారంగా తన వివాహ బంధం రద్దు అయినట్లు ప్రకటించాలని కోరిన ఓ భర్త అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ఫత్వాకు స్వతంత్రంగా చట్టపరమైన గుర్తింపు లేదని, అది కోర్టు తీర్పునకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. వివాహ రద్దు వంటి అంశాల్లో తుది నిర్ణయం తీసుకునే 2లో



## గోదావరి ప్రాజెక్టులకు సమాధి

**ఎపి డైరెక్షన్‌లో నడుస్తున్న జీఆర్‌ఎంబీ**

**తెలంగాణకు జై అనని రేవంత్ సిఎంగా ఉన్నారు**

**జయశంకర్ ఆరాటం..కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ సాకారం**

**జయశంకర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన హరీష్ రావు**

సిద్దిపేట : కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి 2లో

## జగన్ అరాచకాలతో జనం బెంబేలు



**పరామర్శల పేరుతో శాంతిభద్రతల సమస్య**

**గంజాయి, తాగుబోతు బ్యాచ్‌లతో వీరంగం**

**రెండున్నరేళ్లలో అనేక రకాలుగా అకృత్యాలు**

**ఇప్పటికే ముగ్గురు ప్రాణాలు కోల్పోయినా పాశ్చాత్తాపం ఏదీ**

**మీడియా సమావేశంలో మండిపడ్డ హోంమంత్రి అనిత**

అమరావతి : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పారమర్శల పేరుతో రాష్ట్రంలో అరచాకం సృష్టిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి పరామర్శల పేరుతో జగన్ సృష్టించిన విధ్వంసాన్ని వివరిస్తూ మీడియాకు ఆమె ప్రజెంటేషన్ ఇచ్చారు. జగన్ పర్యటనల్లో సృష్టించిన అరాచకాల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ... తన రాజకీయం కోసం పేదలను గొడ్డలి పార్టీ అధ్యక్షుడు ఇబ్బంది పెడుతున్నారని ధ్వజమెత్తారు. 2లో

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

**దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024ల ఉపసంహరణ**

**యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదం**

**రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు**

**కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు**

**వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి**

**పలు కీలక నిర్ణయాలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ యాక్ట్-2026, ఏపీ పీపీపీ పాలసీ-2026 ముసాయిదాకు మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దిశ బిల్లు-2019, ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు-2024లను ఉపసంహరించి.. మరింత పటిష్ఠ చట్టాల రూపకల్పనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కేబినేట్ అనంతరం వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు.**



అమరావతి : మున్సిపల్ భూముల లీజు గడువు పెంపునకు చట్టసవరణల ప్రతిపాదన, యూడీఏల పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. పాదచారుల భద్రత పాలసీ-2026, రెండు కొత్త ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు, కొత్త జిల్లాలకు 15 కొత్త డీఈవో పోస్టులు, అమరావతి క్యాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు రూ.1002.49 కోట్లు కేటాయింపునకు తరువాయి 2లో

# అరుణాచల్ ప్రదేశ్‌లో భూప్రకంపనలు

## రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.1గా నమోదు

ఇటానగర్,ఆగస్ట్6 : అరుణాచల్‌ప్రదేశ్‌లోని అప్పర్ సియాంగ్ జిల్లాలో గురువారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 5.1గా నమోదయింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. ఈ రోజు తెల్లవారుజాము 5.45 గంటలకు అప్పర సియాంగ్ జిల్లాలోని పాంగిన్‌కు 116 కిలో మీటర్ల దూరంలో.. 11 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. అయితే ఈ భూకంపానికి ముందు మూడు చిన్న ప్రకంపనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. అవి ఉదయం 3.40 గంటలకు 5 కిలోమీటర్ల లోతులో 2.8 తీవ్రతతో ఒకటి.. దీని తర్వాత 3.55 గంటలకు 3.2 తీవ్రతతో మరొకటి వచ్చిందని వివరించింది. అలాగే ఉదయం 4.34 గంటలకు 2.8 తీవ్రతో ఇంకొకటి వచ్చిందని తెలిపింది. పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. రోవైపు ఇదే రాష్ట్రంలోని షి యోమి జిల్లాలో బుధవారం భూకంపం సంభవించింది. ఇది 5.0 తీవ్రతతో వచ్చింది. ఈ జిల్లాకు ఈశాన్యంగా 60 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం నమోదైంది. ఇక్కడ కూడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతం భూకంపం జోన్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాంతంలో తరచూ అత్యధికంగా భూ ప్రకంపనలు జరుగుతున్నాయి.

# రోడ్డుప్రమాదంలో గ్యాంగ్‌స్టర్ అతీక్ కొడుకు దుర్మరణం

## వేగంగా కారు డివైదర్‌నుఢీకొనడంతో ప్రమాదం

లక్నో,ఆగస్ట్6 : ఉత్తర్‌ప్రదేశ్ గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ చిన్నకొడుకు అబన్ అహ్మద్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. జైల్లో ఉన్న తన సోదరుడిని కలిసేందుకు వెళ్తుండగా.. ఝాన్సీ ప్రాంతంలో హైవేపై అతడు ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వాహనంలో అబన్ తో పాటు మరో నలుగురు వ్యక్తులు ఉన్నారు. ప్రమాద తీవ్రతకు కారు ముందుభాగం నుజ్జునుజ్జ య్యింది. అబన్‌తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారు. అతి వేగమే ఘటనకు కారణమని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపీ అతీక్ అహ్మద్‌పై దోపిడీ, కిడ్నాప్, హత్య కేసులు ఉన్నాయి. బీఎస్పీ ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో కీలక సాక్షి అయిన ఉమేశ్ పాల్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే ఓ కేసులో జైల్లో ఉన్న అతీక్, అతడి సోదరుడిని 2023 ఏప్రిల్‌లో పోలీసులు వైద్య పరీక్షలకు తీసుకెళ్తుండగా.. ముగ్గురు దుండగులు వారిని కాల్చిచంపారు. కాగా.. పాల్ హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ మూడో కుమారుడు అసద్ పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇక, అతీక్ మరో ఇద్దరు కుమారులు మహమ్మద్ ఉమర్, మహమ్మద్ అలీ ఇతర కేసుల్లో జైల్లో ఉన్నారు. ఉమేశ్ పాల్ హత్య కుట్రలో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అతీక్ భార్య పర్వీన్ పరారీలో ఉంది. ఇప్పుడు అబన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఒకప్పుడు ఈ గ్యాంగ్‌స్టర్ కుటుంబం తూర్పు ఉత్తర్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాలను నియంత్రించింది.

# జగన్ అరాచకాలతో జనం బెంబేలు

రెండేళ్లలో జగన్ చేసిన పర్యటనలతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. పరామర్శల పేరుతో విధ్వంసం, అరాచకం సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ బూటకపు పరామర్శలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మంచి, చెడు రెండింటిని ప్రజలు గమనిస్తారని తెలిపారు. ఈ రెండేళ్లలో రెండు వేర్వేరు నడవడిక ఉన్న నాయకులను ప్రజలు చూశారని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడుతు న్నారని, సీఎం కృషితోనే పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా మద్దతు ఇస్తోందని వెల్లడించారు. మరోవైపు గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బయట అడుగు పెడితే విధ్వంసం, అరాచకం జరుగుతోందని ఆగ్రహించారు. ఆయన బయట అడుగుపెడితే మహిళలకు రక్షణ లేదని, సామాన్య ప్రజలు వ్యాపారాలు చేసుకోలేరని చెప్పుకొచ్చారు. పోలీసులను సైతం బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఏపీలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏదో ఒక పరామర్శ పేరుతో ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని దుయ్యబట్టారు. భవిష్యత్తు మన బిడ్డలదని... మన చుట్టూ ఎలాంటి నాయకులు ఉన్నారో గమనించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ధర్నాలు, నిరసనలు చేసే హక్కు ప్రతిపక్షానికి ఉందని చెప్పుకొచ్చారు. వైసీపీ నేతలు బాధ్యతాయుతమైన ప్రశ్నలు అడగాలని.. తాము సమాధానం చెబుతామని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క పనినైనా ఆయన చేస్తున్నారా ప్రజలు ఆలోచించాలని పేర్కొన్నారు. దిశాబిల్లు ఉపసంహరణపై హోం మంత్రి అనిత మాట్లాడారు. జగన్ హయాంలో దిశా చట్టం లేకుండానే పోలీస్ స్టేషన్లు పెట్టారని, పోలీసులకు బాధ్యతలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. పోలీసులకు ఫింగర్ ప్రింట్ అథంటికేషన్ ఎక్యూప్‌మెంట్ కూడా వైసీపీ హయాంలో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఎంతమంది వస్తారు, బారికేడ్లు ఎంత ఎత్తులో ఉండాలో పోలీసులే చెబుతారని అన్నారు. చట్టాలను గౌరవించేవారికి అవి వర్తిస్తాయని చెప్పారు. వారు నిబంధనలను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. విధ్వంసం సృష్టించాలనే ఆయన బయటకు వస్తున్నారని మండిపడ్డారు. 2019కు ముందు ఒక్క ఛాన్స్ అని చెప్పి అరాచకం సృష్టించారని ఆగ్రహించా రు. శుక్రవారం వస్తే చాలు ఎవరిని జైల్లో పెడతారో తెలియని పరిస్థితి వైసీపీ హయాంలో ఉందని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పనుల గురించి చెప్పుకోవడానికి ఎన్ని పేజీలైనా సరిపోవని తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ చూడలేకపోతున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎక్కడికి వచ్చినా విధ్వంసాలు, ఉద్రేకాలు సృష్టిస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించే తాము చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జగన్ వెనుక ఉన్నది జన్‌జీలు కాదని.. గంజాయిలు అని ఎద్దేవా చేశారు. జగన్‌కు అర్హత మేరకే సెక్యూరిటీ కల్పించామని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. డీఎస్సీ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని కోర్టులు చెప్పాయని ప్రస్తావించారు. వైసీపీ నేతలకు మంత్రి నారా లోకేశ్ అంటే భయమని విమర్శించారు. భస్మాసురుడికి అహం తలకెక్కినట్లే జగన్ ప్రవర్తన ఉందని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చిన ప్రజల నాశనాన్ని కోరుకున్నారని ఆగ్రహించారు. భస్మాసురుడికి పట్టిన గతే గొడ్డలి పార్టీ అధ్యక్షుడికి పడుతుందని హోం మంత్రి అనిత సెటైర్లు గుప్పించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు ఏపీని అభివృద్ధి చేస్తున్నారని ఉద్ఘాటించారు. ఆయన విధ్వంసం, అరాచకాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మిర్చి రైతుల పరామర్శ పేరుతో గుంటూరు మిర్చియార్డుకు వెళ్లి రైతులను తన బౌన్సర్లతో కొట్టించారని ఆగ్రహించారు. మిర్చి టిక్కీలను ఫ్యాన్ పార్టీ నేతలు దొంగతనం చేశారని ఆరోపించారు. పరామర్శ పేరుతో బల ప్రదర్శనలు చేసి.. రైతులను కొట్టి.. దొంగతనాలు చేస్తారా..? ఇదేం తీరు.? అని ప్రశ్నించారు. గంజాయి తాగండి... మహిళలను ఏడ్పించాలని జగన్ మోహన్ రెడ్డి జనాలకు చెప్పాలనుకుంటున్నారా..? అని ఎద్దేవా చేశారు. జగన్ సొంత బాబాయ్ హత్యలో ఆయన వ్యవహరించిన తీరు చూశారని తెలిపారు. తల్లిదండ్రులు యువతను గొడ్డలి పార్టీ కార్యక్రమాలకు పంపొద్దని హోం మంత్రి అనిత సూచించారు.

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామపం పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుంటామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ-10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ-10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఆ భారం తగ్గాలని మా పార్టీ కోరుకుంటోంది. తల్లిదండ్రులు పిల్లలకు ఉన్నత విద్య అందించాలనుకున్నప్పుడు దానిని వారు భారంగా భావించకూడదు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# గోదావరి ప్రాజెక్టులకు సమాధి

పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు.గోదావరిలో 380 టిఎంసిల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమం ముఖ్యంగా నీళ్ల కోసమే వచ్చిందని గుర్తుచేసిన హరీశ్ రావు, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ప్రాజెక్టులకు సంబంధించి ఒక్క అనుమతి కూడా తీసుకురాలేకపోయిందని దుయ్యబట్టారు. గతంలో 18 సార్లు జీఆర్ఎంబీ సమావేశాలు జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించినా,ఆనాడు తెలంగాణ ప్రభుత్వం వాటిని తిప్పికొట్టి అన్ని అనుమతులు సాధించిందన్నారు. కానీ నేడు చరిత్రలో తొలిసారిగా గతంలో అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను కూడా రద్దు చేసి, రివ్యూ చేయాలనే అంశాన్ని జీఆర్ఎంబీ అజెండాలో చేర్చడం శోచనీయమన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులు, నీళ్లపై కనీస సోయి లేదని, ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, ప్రభుత్వం వద్ద చిత్తశుద్ధి ఉంటే ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులు కుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ÷ఖాఖ స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును నిర్మించే విషయంలో ఏపీ సర్కార్‌తో తెలంగాణ సర్కార్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పూర్తిగా త్యాగం చేశారని, కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని హరీశ్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఎప్పుడూ పాల్గొనని, కనీసం 'జై తెలంగాణ' అని అనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శించారు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. మొదట అజెండాలో లేదన్నారని, ఆ తర్వాత ఢిల్లీ మీటింగ్‌లో చేర్చారని, సమావేశానికి హాజరుకామని చెప్పి వెళ్లి సంతకాలు పెట్టారని విమర్శించారు. ప్రభుత్వం కోర్టులలో వేసిన పిటిషన్ల నిర్వహణ రాక అట్టర్ ఎ÷-లాప్ అయిందని, కనీసం రిట్ పిటిషన్ వేయడం కూడా ఈ ప్రభుత్వానికి రావడం లేదని ఎద్దేవా చేశారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్విన్ టవర్స్ నిర్మాణ బాధ్యతలను ఎల్అండ్‌టీకి అప్పగించేందుకు అంగీకారం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు డిజైన్ల కోసం అదనపు నిధులు, అమరావతి భూ కేటాయింపులపై జీవోఎం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు ఎపిఐఐసికి బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు సియుడిఎకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా యుడిఏ పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, వాటి సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసిందన్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు జఆ÷ూ హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ పిపిపి పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ఖఖఖ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. భారీ పెట్టుబడుల ఆకర్షణెళి కొత్త పిపిపి పాలసీ లక్ష్యమని తెలిపారు. మోతడకలో 2,344 ఎకరాల్లో ల్యాండ్ పూలింగ్‌కు ఆమోద ముద్ర పడిందన్నారు. హైస్పీడ్ రైలు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు భూముల సమీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# విదేశీ విరాళాలపై ఆంక్షల కత్తి

## కేంద్రం తీరుపై మండిపడ్డ ఎంపి శశిథరూర్

న్యూఢిల్లీ : దేశంలో విదేశీ నిధుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు, పారదర్శకతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధుల నియంత్రాణ చట్టం సవరణ-2026 బిల్లును తీసుకువచ్చింది. దీనిద్వారా ప్రస్తుతం అమలులో ఉన్న విదేశీ విరాళాల నియంత్రణ చట్టం మరింత కఠినతరం కానుంది. ఈ బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని కేంద్రం యోచిస్తోంది. ఈ నేపథ్యంలో ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు-2026పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఈ కొత్త బిల్లు దేశంలోని పౌర సమాజంపై ప్రభుత్వ నియంత్రణను మరింత పెంచేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు.. స్వచ్ఛంద సంస్థలు, మానవ హక్కుల సంఘాలను సమాజంలో అభివృద్ధి భాగస్వాములుగా కాకుండా, విదేశీ ప్రమేయాలుగా చూపేలా ఉన్నాయని శశిథరూర్ ఆరోపించారు. 'ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా, గడువు ముగిసినా లేదా సరెండర్ చేసినా.. ఆ సంస్థలకు చెందిన విదేశీ విరాళాలు, ఆస్తుల నిర్వహణను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకునేందుకు ఈ కొత్త బిల్లు వీలు కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక 'అధికార యంత్రాంగం' ఏర్పాటుకు కేంద్రం పావులు కదుపుతోంది. ఈ నిబంధన ద్వారా పాలనా పరమైన నిర్ణయాలతోనే స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడిచే ఆస్పత్రులు, విద్యాసంస్థలు, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉంది' అని థరూర్ ఆరోపించారు. కేరళలో పలు ఛారిటబుల్ ట్రస్టులు, పాఠశాలలు, ఆస్పత్రులు గత శతాబ్ద కాలంగా కులమతాలకు అతీతంగా పేదలకు వైద్య, విద్యా సేవలు అందిస్తున్నాయని థరూర్ గుర్తుచేశారు. ఈ సంస్థలు స్థానిక విరాళాలతో పాటు విదేశీ నిధుల ద్వారా ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నాయని చెప్పారు.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అःఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అःఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# 1.05కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

అధికారం కేవలం కోర్టులకే ఉంటుందని వెల్లడించింది. అయితే, విడాకులు కోరే వ్యక్తికి చట్టప్రకారం సంబంధిత ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించి విడాకులు పొందే హక్కు ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ రద్దు పిటిషన్ దాఖలు చేస్తే, దానిని సంబంధిత కోర్టు నిబంధనల ప్రకారం విచారిస్తుందని పేర్కొంది. కాగా, ఈ తీర్పు మతపరమైన ఫత్వాల చట్టబద్ధత, వివాహ రద్దు పక్రియపై కీలకమైన స్పష్టతను ఇచ్చిందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఉమెన్ సేఫ్టీ వింగ్ కస్టడీలో ఉదయ్ కృష్ణారెడ్డి

## ట్రైనీ ఐపిఎస్‌ను ప్రశ్నిస్తున్న పోలీసులు

## నేటితో ముగియనున్న పోలీస్ కస్టడీ

హైదరాబాద్,ఆగస్ట్6 : ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటల వరకు కస్టడీ కొనసాగనుంది. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ సేఫ్టీ డీసీపీ లావణ్య నాయక్ ఆధ్వర్యంలో విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీసీపీ .. అత్తాపూర్ పీఎస్‌కు చేరుకున్నారు. కృష్ణారెడ్డిని డీసీపీ పర్యవేక్షణలో సీఐ జ్యోత్స్న విచారిస్తున్నారు. కస్టడీలో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణలో కీలక ఆధారాలు సేకరించే దిశగా పోలీసులు దృష్టి సారించారు. ప్రధానంగా మిస్సైన మొబైల్ ఫోన్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. ఉదయ్ కృష్ణారెడ్డి రెండో మొబైల్ పైన ఆరా తీస్తున్నారు. మిస్సైన రెండో మొబైల్ దొరికినట్లయితే మరికొన్ని కీలక అంశాలు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఉదయ్‌కు సంబంధించిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు సీజ్ చేసి ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. హైదరాబాద్‌లోని జాతీయ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఉదయ్ కృష్ణారెడ్డిని గత నెల 28న పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలంటూ ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అధికారులు ఉప్పరపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. రెండు రోజుల పాటు కస్టడీకి న్యాయస్థానం అనుమతిచ్చింది. ఈ నేపథ్యంలోనే ఉదయ్ కృష్ణారెడ్డిని కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌తో పరిచయం, లైంగిక వేధింపులు, తదితర అంశాలపై పోలీసుల విచారణ కొనసాగనుంది.

# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్,ఆగస్ట్6 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి

### మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి.




మిర్యాలగూడ, ఆగస్టు 6,(ది క్రైమ్ న్యూస్): తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం, దిశానిర్దేశం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. యువత జయశంకర్ సార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆచార్య జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

## ఆషాఢమాస బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు



కామారెడ్డి జిల్లా ఈ క్రైమ్ న్యూస్ (ప్రతినిధి) : ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలంలోని అభి స్కూల్ ఆధ్వర్యంలో పోచమ్మ అమ్మవారికి, తల్లి ఆషాడ మాసం బోనాల పండుగ ఉత్సవాలలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వయంగా బోనం ఎత్తుకుని అమ్మ వారికి బోనం సమర్పించారు ఈ బోనాల కార్యక్రమంలో ప్రిన్సిపల్ గర్భడే సునీల్ లౌకిక్ రమేష్ తోటి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ సార్ జయంతి

### పలు గ్రామాల్లో సార్‌కు నివాళి

నిజామబాద్,ఆగస్ట్6 : ఉమ్మడి జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. స్వర్ణకార సంఘం భవనంలో ఆయన చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం రాష్ట్ర కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు హనుమాన్లు చారి మాట్లాడుతూ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ప్రధాన సిద్దాంతకర్త అని గుర్తు చేశారు. తన జీవితాన్ని ప్రాంతీయ హక్కుల పరిరక్షణకు అంకితం చేశారని, కాకతీయ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సిలర్‌గా పనిచేసిన గొప్ప విద్యావేత్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు చిరస్మరణీయమని పిట్లం తహసీల్దార్ మహేందర్ అన్నారు. పిట్లం తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ సిద్దాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మహేందర్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మేధోబలాన్ని అందించిన మహనీయుడు అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా చాటి చెప్పి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, నిబద్ధతతో సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. బాన్సువాడ డివిజన్ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సిద్దాంత కర్త, ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మక్బూల్, తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి






మిర్యాలగూడ, ఆగస్టు 6, (ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ కుమార్, 17వ వార్డు కౌన్సిలర్ నూకల కవిత--వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోడిరెక్క ఇంద్రకుమార్, మొయిజ్ తదితరులతో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ జీవితాంతం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ఆయన ఒకరని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి జయశంకర్ సార్ అందించిన మేధోపరమైన మార్గదర్శకత్వం, ఉద్యమానికి అందించిన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ సంఘం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నుంచి వెయ్యిమంది టీఆర్ఎస్ నాయకులతో సామాజిక తెలంగాణ సంకల్ప సభకు భారీ ర్యాలీ

### సభను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు



క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ నేతృత్వంలో సుమారు వెయ్యిమంది నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లి సభను విజయవంతం చేశారు. సభలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక న్యాయం అందించడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, మహిళలు, నిరుద్యోగ యువత, రైతుల హక్కుల పరిరక్షణకు టీఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు, ఇంకా సాధించాల్సిన లక్ష్యాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే ఈ సంకల్ప సభ నిర్వహించినట్లు చెప్పారు. విద్య, వైద్యం ఇప్పటికీ సామాన్యులకు అందుబాటులో లేవని, రైతులు, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె విమర్శించారు. ప్రతి గ్రామంలో, హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో సామాజిక న్యాయ తెలంగాణపై సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి అనంతరం వేలాది మంది కార్యకర్తలతో సామాజిక న్యాయం కోసం ఢిల్లీకి వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అస్లాం, దయానంద్, కుమార్, విష్ణు, మురుగేసన్, ప్రవీణ్, సూర్యప్రకాష్, యాదగిరి, రాంభూపాల్ రెడ్డి, స్వామి గౌడ్, వలి, చందు, అసిఫ్, లక్ష్మి, మాధవి తదితర నాయకులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన సుమారు వెయ్యిమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రతి టీఆర్ఎస్ నాయకుడు, కార్యకర్తకు వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి వెన్నెముక

### - సెంటినరీ కాలనీ తెలంగాణ కార్మిక సంఘం కార్యాలయంలో నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



రామగిరి, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని ఆర్.జీ-త్రీ ఓ ఏపిఏ ఏరియా టిబిజికెయస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి సాంబయ్య అన్నారు.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆయన పాత్ర చిరస్మరణీయమని తెలిపారు. సెంటినరీ కాలనీ తెలంగాణ కార్మిక సంఘం కార్యాలయంలో నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ చురుకుగా పాల్గొని ఉద్యమానికి మార్గదర్శకుడిగా, సలహాదారుడిగా విశేష సేవలు అందించారని గుర్తుచేశారు.తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి, రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారని కొనియాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అధ్యాపకుడిగా అనేక మంది విద్యార్థులకు మార్గనిర్దేశం వేస్తూ వృత్తి పట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, తెలంగాణ పట్ల అంకిత భావాన్ని పెంపొందించారని అన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో చైతన్యపరిచి, రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవా శ్రీనివాస్, బోయినపల్లి శ్రీకాంత్ రావు, రమేష్,సైండ్ల సత్యనారాయణ, రావు,రవన్న దాసరి మల్లేష్,గండి శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం రవిశంకర్ గౌడ్, గిటుకు శ్రీనివాస్,చిప్ప సురేష్ ,పొన్నం సదయ్యగౌడ్,పూర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల వేళ ఈవ్ టీజర్స్ అరెస్ట్

### రగంగంలోకి దిగి పట్టుకున్న షీటీమ్స్

హైదరాబాద్,ఆగస్ట్6 : బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళల భద్రత కోసం షీటీమ్స్ ప్రత్యేక నిఘా చేపట్టాయి. ఉత్సవాల్లో భాగంగా దేవాలయాల వద్ద మహిళలను కొందరు వ్యక్తులు వేధింపులకు గురిచేశారు. మహిళల ఫిర్యాదు ఆధారంగా షీటీమ్స్ రంగంలోకి దిగారు. మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వేధింపులకు గురిచేసిన 678 మంది ఈవ్‌టీజర్లను గుర్తించారు. సీసీటీవీ ఫుటేజ్, వీడియో ఆధారాలతో నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆకతాయిలను కోర్టులో హాజరుపర్చగా.. న్యాయస్థానం పలువురికి శిక్షలు విధించింది. 25 మందికి జైలు శిక్షతోపాటు జరిమానాలను కోర్టు విధించింది.

## జయశంకర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

### పీఏసీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ



క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పీఏసీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ అన్నారు. గురువారం తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ (రైల్వే అండర్ బ్రిడ్జి) వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏసీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై, మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహానీయుడిగా, తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన సిద్ధాంతకర్తగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. జీవితాంతం తెలంగాణ కోసం అంకితభావంతో పనిచేసిన జయశంకర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. యువత ప్రొఫెసర్ జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కె. రాంచందర్, వార్డు సభ్యురాలు శ్రీకళ, సాయన్న, గోవింద్ చారి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, గఫూర్, శ్రీకాంత్ దేవులపల్లి, సత్యనారాయణ, బస్వయ్య, వెంకట్ రాములు, నటరాజ్, రాజేందర్, సాంబయ్య, సుధాకర్, యూ. సత్యనారాయణ, సయ్యద్ మీర్ అలీ, కుటుంబరావు, మహేందర్ సింగ్, ప్రభాకర్ యాదవ్, రఘువీర్, సమీర్, మహేష్, సాయి కిరణ్, ప్రదీప్ యాదవ్, దానయ్య, వెంకటయ్య, కె. రవి, వినయ్, సాయి, మహిళా నాయకులు కుమారి, రాములమ్మ, ముంతాజ్ బేగం, గౌసియా, లక్ష్మి, సబియా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలే లక్ష్యం.. లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గానికి బాధ్యతలు



మేడ్చల్, ఆగష్టు 06(ది క్రైమ్ న్యూస్) : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--320సి ఆధ్వర్యంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి 22వ క్లబ్ అధికారుల పదవీ స్వీకార (ఇన్‌స్టాలేషన్) కార్యక్రమం బుధవారం కుషాయిగూడలోని జీజీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా గవర్నర్ లయన్ కల్లెం కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవే లయన్స్ ఉద్యమానికి మూల స్ఫూర్తి అని, విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, పేదలకు సహాయక కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు చేరువయ్యే సేవా కార్యక్రమాల ద్వారా క్లబ్ మరింత ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా లయన్ కె. ఇన్నారెడ్డి (ఐపీడీజీ, మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి) వ్యవహరించారు. కార్యక్రమంలో డా. సురేష్ కుమార్ మండా (మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), గుంటుక శేఖర్ రెడ్డి (రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్), పీడీజీ సి. వెంకట్ నారాయణ రెడ్డి, పీడీజీ పి. సూర్యనారాయణ, కల్లెం మోహన్ రెడ్డి, మూలవర్తి శ్రీనివాసరావు, గుడిగంట్ల రామ, సి. వీరప్పన్, భాస్కర్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 2026--27 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడిగా వి. వెంకట కృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించగా, ఇతర నూతన కార్యవర్గ సభ్యులు కూడా బాధ్యతలు చేపట్టారు. నూతన బృందం సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ క్లబ్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కరిపే ప్రవీణ్ వంజరి, రాజేందర్ రెడ్డి, రూపరెడ్డి, కశ్యపి రెడ్డితో పాటు లయన్స్ సభ్యులు, వివిధ క్లబ్‌ల ప్రతినిధులు, సామాజిక ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

బోధన్,ఆగస్ట్6 : నాటిన ప్రతీ మొక్కను సరంక్షించాలని బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి అన్నారు. బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆమె అధికారులు, కౌన్సిలర్లతో కలిసి గురువారం వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ అధ్యాపకులు నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతలను విద్యార్థులకు అప్పగించాలని అన్నారు. నాటిన మొక్కలు ఏపుగా పెరిగి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు దోహదం చేస్తాయని ఆమె అన్నారు. మొక్కలు నాటడం ముఖ్యం కాదని, నాటిన ప్రతీ మొక్క సంరక్షించాలని, ఇందుకు మనమందరం బాధ్యతగా మెదలాలని పద్మావతి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో సుమారు వందకు పైగా వివిధ రకాల మొక్కలు నాటారు.

# సంపాదకీయం

## ప్రజా సమస్యలపై శ్రద్ధ పెట్టని పార్లమెంటు !

ఐపార్లమెంట్ సమావేశాలు నానాటికీ దిగజారి పోతున్నాయి. అధికార, విపక్షాల పట్టుతో సమావేశాలు సాగడం లేదు. గందరగోళం మధ్యనే ప్రభుత్వం బిల్లులు పాస్ చేసుకుంటూ పోతోంది. విపక్షం కూడా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నచందంగా సాగుతోంది. చర్చలు జరక్కుండా ప్రజాధనం వృధా చేస్తున్నారు. వర్షాకాల సమావేశాలు కూడా ఎలాంటి పురోగతి లేకుండా ముగింపు దశకు చేరుకున్నాయి. అసలు మోడీ హయాంలో చర్చలు సాగడం లేదని అనుకుంటుంటే విపక్షం అంతకుమించి అన్నట్లుగా పార్లమెంట్ స్తంభనకే పట్టుబుడతోంది. ఇది నిజంగా పార్లమెంట్ చరిత్రలో మాయని మచ్చగా నిలిచిపోవడం ఖాయం. ఎందుకంటే గత కొన్ని ఏళ్లుగా పరిశీలన చేస్తే అసలు చర్చలు సాగడం లేదు. అర్థవంతమైన చర్చలు అస్సలు చేయడం లేదు. విపక్షలు పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి, పార్లమెంట్ బయట ఆందోళనలు చేస్తున్నాయి. పార్లమెంట్‌లో ఎన్నో అవకాశాలు ఉంటాయి. ఎన్నో రూల్స్ ఉంటాయి. వారు చర్చించాల్సిన విషయాలను ఈ పద్దతిలో చర్చించడం లేదు. కేవలం రాజకీయం క ఓసం రచ్చ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ఇకపోతే స్పీకర్ సమర్థతపైనే చట్టసభల్లో సమస్యలపై చర్చ సాగుతుంది. స్పీకర్ నిజాయితీగా, నిష్పక్ష పాతంగా ఉంటే చట్టసభల్లో అర్థవంతమైన చర్చకు అవకాశం ఉంటుంది. అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా ఇదే వర్తిస్తుంది. గతంలో కాంగ్రెస్ హయాలో అయినా, ఎన్‌డిఎ హయాంలో అయినా చర్చలు ఫలవంతంగా సాగేవి. ప్రతిపక్షాలు ఎక్కడ ఏ సమస్యలు లేవనెత్తుతాయా అని ప్రభుత్వాలు ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేసేవి. నీలం సంజీవరెడ్డి, బలరామ్ జాకఢ్, శివరాజ్ పాటిల్, పిఎ సంగ్మా ఇలా ఎందరో స్పీకర్లు సభాధ్యక్షస్థానానికి వన్నె తెచ్చారు. సమస్యలపై చర్చలకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ చర్చలంటే విపక్షం నుంచే అన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే గత 12 ఏళ్లుగా అంటే..మోడీ అధికారం చేపట్టిన తరవాత చట్టసభల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేకుండా పోయింది. అర్థవంతం కాదు కదా అసలు చర్చలకే ఆస్కారం కనిపించడం లేదు. విపక్షం నుంచి ఎవరైనా లేస్తే..స్పీకర్ మైక్ కట్ చేయడం అలవాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రజలు ఏమనుకుంటున్నారో ఎలా తెలుస్తుంది. నిజానికి ప్రభుత్వమే చర్చలకు ఆహ్వానించాలి. తమ పాలనా విధానాలపై ప్రజల్లో ఎలాంటి ప్రభావం ఉందో అన్నది తెలుసుకోవాలి. అయితే మోడీ ప్రభుత్వం సమస్యలపై చర్చలను కోరుకోవడం లేదు. చర్చ జరిగితే సమాధానం ఇవ్వడం, ఇరుకున పడడం ప్రభుత్వానికి ఇష్టం లేదన్నది అర్థం అవుతోంది. ఇలాంటి సందర్భాల్లో స్పీకర్ జోక్యం చేసుకుని ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడడం, వారిని అనునయించడం జరిగేది. వారు ఏం కోరుకుంటున్నారో మైక్ ఇవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. కానీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏదేని సమస్యపై లేచి నిలబడితే మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన అరోపణ. కనీసం విపక్షనేతకు గౌరవం ఇవ్వాలన్న ఆలోచన కూడా లేకుండా లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వ్యవహరిస్తున్నారని విపక్ష సభ్యులు పదేపదే అరోపిస్తున్నారు. సమావేశాలను ప్రత్యక్షం గా వీక్షించే వారికి ఇది స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఈ సీజన్‌లో అసలు విపక్ష సభ్యులు కూడా మాట్లాడకుండా పోడియం వద్దకు రావడం, నినాదాలు చేయడం, వెళ్లిపోవడం అలవాటు చేసుకున్నారు. దీంతో స్పీకర్ కూడా సభను వాయిదా వేసి పోతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోడీ సభకు హాజరు కావడం లేదు. విద్యార్థుల సమస్యలు కావచ్చు, ఇతర సమస్యలు కావచ్చు..ప్రధాని మాట్లాడడం లేదు. కేవలం సోషల్ మీడియా ద్వారా తన భావాలను వెల్లడిస్తున్నారు. బలాల సంఖ్య ఎలా ఉన్నా విషయం మాత్రం ప్రజలకు కూడా అర్థం అవుతోంది. పార్లమెంట్ సమావేశాలు ఎన్ని రోజులు జరిగినా మొక్కుబడిగా మమ అనిపిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ సాగడం లేదు. దేశంలో అవినీతి, అక్రమాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అనేక సమస్యలు ఉన్నాయి. సమావేశాల్లో అనేక అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది.కానీ విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. కేవలం ప్రధాని పడికట్టు పదాలతో ఇచ్చే ఉపన్యాసమే ప్రధాన వార్తగా చలామణి అవుతుంది. వికసిత భారత్, ఆత్మనిర్భర భారత్ వంటి పడికట్టు పదాలు తప్ప దేశం పురోగతికి సంబంధించి న అంశాలపై చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వాజ్‌పేయ్, పివి నరసింహారావు, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రధానులుగా ఉన్న సమయాల్లోనూ పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు సాగేవి. కానీ ప్రస్తుతం చర్చలకు ఆస్కారం లేకపోవడంతో విపక్ష ఎంపిలు పోడియం వద్ద ఆందోళన చేయడం, సభనుంచి బయటకు రావడం రివాజుగా మారింది. ఇకపోతే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఈ విషయంలో ఎందుకనో విపక్షం వైపు చూడడం మానేశారు. విపక్ష సభ్యుల ప్రస్తావనలకు స్పందించడం లేదు. ఇది ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అంతేకాదు...తన వైఖరిని మార్చుకుని ప్రజలకోసం పార్లమెంట్ అన్నది గుర్తించాలి. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, పార్లమెంటులో చర్చలు జరగాలి. అర్థవంతమైన చర్చలకు ఆస్కారం ఉండాలి. స్పీకర్ అలాంటి అవకాశం కల్పించాలి. గతంలో పనిచేసిన స్పకీర్లు అనుసరించిన తీరును నడవాలి. అప్పుడే పార్లమెంట్ సమావేశాలకు అర్థం ఉంటుంది. అధికార బిజెపి కూడా ప్రజాస్వామ్యబద్దంగా పనిచేయడానికి సిద్దంగా ఉండాలి. గత పదేళ్లతో పోలిస్తే 2024 ఎన్నికల్లో బిజెపి బలం గణనీయంగా పడిపోయింది. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతున్నామని గుర్తించాలి. ఇంకా మభ్య పెట్టే పనులతో ప్రజల్లో మరింత పలచన కాకుండా చూసుకుంటే మంచిది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రధాని సభకు రావడం మర్యాద. విపక్షాలకు కూడా ఆయన సూచనలు చేయవచ్చు. కానీ మంత్రులతోనే పనికానిచ్చేద్దాఆమంటే సరికాదు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. దీనిని గుర్తించకుంటే ప్రజలు తగిన సమయంలో స్పందిస్తారు.

# కల్తీ కట్టడికి గట్టి ప్రయత్నం



ఒకవైపు వాతావరణంలో కాలుష్యం పెరగడం ప్రజారోగ్యానికి తీరని సమస్య కాగా, మరోవైపు కట్టడిలేని కల్తీ ఆహారం ప్రాణాంతకంగా మారుతోంది. హైదరాబాద్ నగరంలో మంగళవారం (4.8.26) పలుచోట్ల తనిఖీలు చేపట్టి 25.3 టన్నుల కల్తీ మసాలా దినుసులు, 89.15 టన్నుల ముడి పదార్థాలను పట్టుకున్నారు. నిందితులు ముగ్గురిని అరెస్టు చేశారు. హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైలన్స్ (హెచ్‌ఫాస్ట్) బృందం ఏర్పడిన 140 రోజుల్లోనే 659 దాడులు నిర్వహించి 254 టన్నుల కల్తీ ఆహారాన్ని పట్టుకోగలిగారంటే తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కల్తీ మహమ్మారి ఏ విధంగా జడలు విప్పి చెలరేగుతోందో తెలుస్తుంది. ఈ రాకెట్‌ను ఛేదించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) కూడా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధం కావడం మంచి ప్రయత్నం. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం తెలంగాణలో గత మూడేళ్లలో ఆహార నమూనాల పరీక్షలు చేయగా, ప్రతి 100 నమూనాల్లో 15 కల్తీవని తేలింది. కల్తీ కారణంగానే 168 వరకు మరణాలు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 100 నమూనాల్లో 9 కల్తీవని బయటపడింది. 2026 ఫిబ్రవరి మార్చి మధ్య ఆంధ్రలోని రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా మూత్రపిండాల వైఫల్యంతో మొత్తం 16మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర సంచలనం కలిగించింది. దేశవ్యాప్తంగా కల్తీని కనుక్కోడానికి సేకరించిన ఆహార నమూనాల్లో కల్తీ తేలిన కేసుల్లో దక్షిణాది రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయి. తమిళనాడు 20 శాతం సగటుతో టాప్‌లో ఉండగా, 14 శాతంతో తెలంగాణ రెండోస్థానంలో ఉంది. 9 శాతంతో ఆంధ్రప్రదేశ్, 6.30 శాతంతో కర్ణాటక తరువాతి స్థానాల్లో ఉన్నాయి. గత మూడేళ్లలో దేశంలో 5.18 లక్షలకు పైగా ఆహార నమూనాలు పరీక్షించి 88,192 మందికి జరిమానాలు విధించారు. 3614 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ఇవన్నీ పరిశీలిస్తే కల్తీ అన్నది చాపకింద నీరులా ఎలా వ్యాపిస్తోందో గమనించవచ్చు. నాణ్యమైన ఆహారం తీసుకుంటేనే మెదడు, అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. జయజయహే జయశంకర్ సార్! కల్తీ పదార్థాల వల్ల తయారైన అనారోగ్యకరమైన ఆహారం కారణంగానే 2018లో ప్రపంచం మొత్తం మీద 12 మిలియన్ మంది ప్రాణాలు కోల్పోయినట్టు 2021లో గ్లోబల్ న్యూట్రిషన్ నివేదిక వెల్లడించింది. పాలు, జున్ను, పండ్లు, కూరగాయలు, మసాలా దినుసులు కల్తీమయమై వినియోగదారులకు కాలేయం, మూత్రపిండాలు, గుండె వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్ర అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. కల్తీ అన్నది జాతీయ స్థాయిలో వ్యవస్థీకృతమైపోతోంది. ప్రజల నిత్యజీవాధారాలైన పాలు, నీళ్లు రసాయనాలతో నిండి ఆహార నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. పౌల్ట్రీలో యాంటీబయోటిక్స్, నీటిలో ఆర్సెనిక్, సీసం లోహాల మూలకాలు ప్రమాదకరంగా తయారయ్యాయి. సుగంధ ద్రవ్యాలు, వంటకు వినియోగించే పాత్రలు కూడా కల్తీకి దోహదకాలుగా ఉంటున్నాయి. దేశంలో లెడ్ క్రొమేట్ అనే రసాయన మూలకం వ్యాప్తిపై స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ చేపట్టిన అధ్యయనంలో కొన్ని వాస్తవాలు బయటపడ్డాయి. 17 నగరాల నుంచి నమూనాలు సేకరించి పరిశీలించగా, దాదాపు అన్ని నమూనాల్లో 14 శాతం వరకు లెడ్ క్రొమేట్ లోహం అత్యధిక స్థాయిలో ఉన్నట్టు తేలింది. పాట్నా, గువాహటి, చెన్నై నగరాల్లో లెడ్ అవశేషాలు అధికంగా కనిపించాయి. ఇక పాడి పరిశ్రమను పరిశీలిస్తే ఇందులో కో ఆపరేటివ్‌ల్లో సగానికి సగం అసంఘటిత కార్మికులే ఉన్నారు. నెయ్యి వంటి పదార్థాలను వీరే ప్రాసెస్ చేస్తుంటారు. తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం దేశంలో ఎంత దుమారం రేపిందో తెలిసిందే. కామన్‌వెల్త్‌లో సత్తా చాటాం సరే.. నెయ్యి కల్తీ గురించి కొన్ని క్షేత్రస్థాయి వాస్తవాలను ప్రస్తావించవలసి ఉంది. డైరీ పరిశ్రమలో ఒక కిలో నెయ్యి తయారీకి ఉత్పత్తి వ్యయం రూ. 550 వరకు అవుతుండగా, ఎవరో ఒకరు కల్తీ చేసిన నెయ్యిని కిలో రూ. 345 కే విక్రయిస్తుంటారు. దీనివల్ల అసలు నాణ్యమైన నెయ్యిని తయారు చేసే రైతు కల్తీ వ్యాపారితో పోటీపడలేకపోతున్నాడు. ఆ నెయ్యి చౌక ధరకు వస్తుండటంతో వినియోగదారులు కొనుగోలు చేయడానికి మొగ్గు చూపుతుంటారు తప్ప అది కల్తీదని, ఆరోగ్యానికి హాని కలిగిస్తుందన్న వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకనే అసలు, కల్తీల మధ్య తేడాలను వినియోగదారులకు స్పష్టంగా తెలిసేలా అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు ముమ్మరంగా సాగించవలసిన అవసరం ఏర్పడింది. కల్తీ పాల ఉత్పత్తుల తయారీ, అమ్మకాలను అరికట్టడమే లక్ష్యంగా చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు అనలాగ్ పనీర్ తయారీ విక్రయాలను నిషేధించారు. అనలాగ్ పనీర్ తయారీలో పాలను వినియోగించకుండా పామాయిల్ వంటి వెజిటబుల్ ఆయిల్‌ను, స్టార్చ్, పాలపొడిని వాడుతుంటారు. ఇది ఆరోగ్యానికి ఎంతో ప్రమాదం. అందుకని మహారాష్ట్ర ప్రభుత్వం అనలాగ్ పనీర్‌పై విధించిన నిషేధాన్ని ఉల్లంఘిస్తే ఆరు నెలల జైలు, రూ. లక్ష జరిమానా తప్పదని, అనలాగ్ పనీర్ తినడం వల్ల ఎవరైనా మరణిస్తే శిక్ష తీవ్రత పెరుగుతుందని హెచ్చరించింది. ఎక్కడైనా ఏదైనా కల్తీ జరిగినట్టు ఫిర్యాదులు వస్తేనే అధికారులు దాడులు చేస్తుంటారు. అలా కాకుండా నిరంతరం ఇదో ఉద్యమంలా సాగవలసిన అవసరం ఉంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎఫ్ఎస్ఎస్ఎఐ ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ అనే మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ఎవరైనా సరే కల్తీ ఆహారంపై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫుడ్ అండ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ యాక్ట్ 2006 ప్రకారం నిందితులకు రూ. లక్ష వరకు జరిమానా, 6 నుంచి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారు.

# తమిళనాట మరోమారు తమిళ్ తాయ్ వాళ్తు' వివాదం

### ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగందని పలువురు ఎంపి ఆరోపణ

చెన్నై,ఆగస్ట్6 : తమిళనాడులో రాష్ట్ర గీతమైన 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలాపన ప్రొటోకాల్ మరోసారి రాజకీయ వివాదానికి దారితీసింది. తిరునెల్వేలిలో జరిగిన మనోన్మణీయం సుందరనార్ యూనివర్సిటీ 33వ స్నాతకోత్సవంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఎంపీలు ఆరోపించారు. కార్యక్రమంలో ముందుగా 'వందే మాతరం', అనంతరం జాతీయ గీతం, ఆ తర్వాత మూడో స్థానంలో 'తమిళ్ తాయ్ వాళ్తు' ఆలపించడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్ర గీతాన్ని ఈ విధంగా మూడో స్థానంలో ఉంచడం తమిళ ప్రజల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా.. ఆ గీత రచయిత సుందరనార్‌ను కూడా అవమానించడమేనని లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, ఎంపీ కార్తి చిదంబరం, చిరుతైగల్ కచ్చి నేత తిరుమావలవన్‌తో పాటు మొత్తం 21 మంది ఎంపీలు గవర్నర్‌కు సంయుక్తంగా లేఖ రాశారు. గత ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయం ప్రకారం.. ప్రభుత్వ, విశ్వవిద్యాలయ కార్యక్రమాల్లో ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు', ముగింపులో జాతీయ గీతం ఆలపించాలని వారు డిమాండ్ చేశారు. వరుసగా మూడోసారి ప్రొటోకాల్‌లో మార్పులు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావులేకుండా రాజ్‌భవన్ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఎంపీలు విజ్ఞప్తి చేశారు.

# గోవా లైంగిక దాడి కేసు

### తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు

ముంబై,ఆగస్ట్6 : 2013 నాటి లైంగిక దాడి కేసులో తెహెల్కా మాజీ సంపాదకుడు తరుణ్ తేజ్‌పాల్‌ను బాంబే హైకోర్టులోని గోవా ధర్మాసనం దోషిగా నిర్ధారించింది. 2021లో మాపుసా కోర్టు ఇచ్చిన తీర్పును ఈ ధర్మాసనం రద్దు చేసింది. జస్టిస్ డాక్టర్ నీలా గోఖలే, జస్టిస్ అమిత్ జమ్సందేకర్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఈ తీర్పును వెలువరించింది. ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద తరుణ్ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. అతడికి విధించిన శిక్షను ధర్మాసనం ప్రకటించనుంది. గోవా ప్రభుత్వం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. కుమార్తె వయస్సు ఉన్న యువతితో అతడు ఈ విధంగా వ్యవహరించారని తెలిపారు. బాధితురాలు పదే పదే తిరస్కరించినప్పటికి తేజ్‌పాల్ తన ప్రయత్నాలను కొనసాగించాడని పేర్కొన్నారు. అదీకాక మ్యాగజైన్ సంపాదకుడిగా అతడు గౌరవమైన స్థానంలో ఉన్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నిందితుడు తరుణ్ తేజ్‌పాల్‌కు గరిష్టంగా శిక్ష విధించాలని ఈ సందర్భంగా కోర్టుకు తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు. 2013లో గోవాలోని ఓ రిసార్ట్ వేదికగా తెహెల్కా పత్రిక థింక్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మ్యాగజైన్ సంపాదకుడు తరుణ్ తేజ్ పాల్ తనపై లైంగిక దాడి చేశాడని సహోద్యోగి ఆరోపించారు.

# మెటా తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్


### తన ఖాతాను నియంత్రిండంపై ఆక్షపణ
### ప్రధాని మోడీ ఒత్తిళ్లకు తలొగ్గద్దని సూచన

న్యూఢిల్లీ,ఆగస్ట్6 : ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటాపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన ఖాతాను ఎందుకు నియంత్రించారని ఆయన ప్రశ్నించారు. తన అకౌంట్ నియంత్రణపై మెటా అధికారులను ప్రశ్నిస్తే సరిగా సమాధానం ఇవ్వడం లేదని, ఈమెయిల్ పంపినా కూడా స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ ఒత్తిళ్లకు తలగొద్దని మోటా సంస్థకు కేజీవ్రాల్ సూచించారు. తన సోషల్ మీడియా ఖాతాను భారత్‌లో ఎందుకు నిలిపివేశారో సంస్థ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని కేజీవ్రాల్ మండిపడ్డారు. మెటా ఇండియా కార్యాలయంలో మౌఖికంగా విచారించినా ఎలాంటి సరైన సమాధానం రాలేదని, తాము పంపిన ఈమెయిల్స్‌కు సాధారణ రసీదులు మాత్రమే వస్తున్నాయని ఆరోపించారు. ఇది చాలా చెత్త సేవ అంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీకి ఒత్తిళ్లకు తలవంచకండి.. లేదంటే భవిష్యత్తులో దేశంలో ప్రధాని ఖాతా ఒక్కటే నడుపుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తారు' అంటూ ఆయన ఎద్దేవా చేశారు. మెటా సంస్థ తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కేజీవ్రాల్ అన్నారు. కాగా, దేశంలో మెటా సంస్థపై ప్రస్తుతం తీవ్రస్థాయిలో ప్రభుత్వ నిఘా, విచారణ కొనసాగుతున్న తరుణంలో కేజీవ్రాల్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.



# వ్యక్తి పరివర్తన గీతా దర్శనం

మనుషులు చిరిగిపోయిన వస్త్రాలను వదిలి కొత్త దుస్తులను ఎలా ధరిస్తారో, అలాగే జరావ్యాధి పీడితమై జీర్ణమైన శరీరాన్ని వదిలి ఆత్మ కూడా మరొక కొత్త దేహాన్ని ఆశ్రయిస్తుంది. 'జీర్ణాన్ని' అనడం వల్ల వార్ధక్యం వచ్చాకనే మనిషి మరణిస్తాడు అనుకోవడం కన్నా ఆయువు తీరడంగా చెప్పుకోవడం సమంజసం. ఒక భౌతిక శరీరాన్ని వదిలి మరొక భౌతిక దేహాన్ని ధరించే జీవాత్మ గమనం స్థూల, సూక్ష్మ కారణ శరీరాల ద్వారా కొనసాగుతుంది. మరణ సమయంలో స్థూల శరీరం మాత్రమే నశిస్తుంది. సూక్ష్మ, కారణ శరీరాలతో జీవాత్మ తన ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. శిశిర ఋతువులో ఆకులు రాలిపోయిన సమయంలో చెట్లు కొత్త ఆకులు చిగురిస్తాయని సంతోషపడతాయే కాని దుఃఖపడవు. శిథిల దేహ పరిత్యాగమే మరణం. ఆత్మ సనాతనమైనది, అమరమైనదని, శరీరం నశించేదని అర్జునుడికి వివరిస్తున్నాడు జగద్గురువు. ఇక్కడ గుర్తించాల్సింది... ఆత్మే శరీరాన్ని స్వీకరిస్తుంది కాని శరీరం ఆత్మను గ్రహించదు. ఆత్మ చైతన్య స్వరూపం. చైతన్యం అని పిలిచే జీవాత్మ శరీరంతో తాదాత్మ్యం చెందినప్పుడు 'నేను' అనే భావన కలుగుతుంది. తాత్వికంగా ఆత్మ గమనాగమనాలు లేని నిశ్చలమైనది. అయితే ఒక దేహాన్ని వదిలి మరొక దేహాన్ని ఎలా స్వీకరిస్తుంది? ఒక దుకాణం నుంచి కుండను మన ఇంటికి తీసుకువస్తాం. నిజానికి దానికి గమనాగమనాలు లేవు. అలాగే సూక్ష్మ శరీరానికి గల గమనాగమనాలు, ఆత్మతో ఉన్న సంబంధాలను అనుసరించి ఒక శరీరాన్నుంచి ఆత్మ మరొక దేహానికి ప్రయాణిస్తున్నది. సహజమైన జనన మరణాల మధ్య ఈ లోకాన్ని ఎలా దర్శిస్తున్నాడన్నదే వ్యక్తి జీవన ప్రయోజనాన్ని గుర్తించేందుకు కొలమానంగా నిలుస్తుంది. రాగద్వేషాలకు లోబడిన అర్జునుడు స్వధర్మ నిర్వహణకు విముఖుడైన సంసార జీవికి ప్రతీక. స్వధర్మాచరణ లేని వ్యక్తి ధర్మభ్రష్టుడు అనబడుతాడు. ధర్మనిష్ఠ జీవన ప్రయోజనానికి దర్పణం కాగా స్వధర్మ విముఖత ఇష్టాయిష్టాలకు పరిమితమైనది. ఇష్టాయిష్టాలకు ప్రాతిపదిక 'నేను నాది' లేదా స్వపర భేదాలనే రాగద్వేషలే.



ఆధ్యాత్మికం

# మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టాలి

● యువత మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి ● ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి,'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు, బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' (డ్రగ్స్ రహిత భారత్) పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ మేరకు కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి నషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమాల్లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సిపిఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బ్రహ్మకుమారిస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు ఆగమాగం...

●స్కాలర్ షిప్‌లు రాక 40లక్షల మంది ఇబ్బందులు ● బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన వలన 40లక్షల మంది విద్యార్థుల జీవితాలు ఆగమాగమవుతున్నాయని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్న విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కుండె గణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు అందాల్సిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కోరుతున్న విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటూ అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అహంకారానికి, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేసిన ఆయన, విద్యార్థుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా విద్యార్థుల పట్ల అన్యాయం చేశాయని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యమాలు చేయకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని, ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ రామగిరి అఖిల్ కుమార్, ఉప్పు కిరణ్, శివంగారి రాజేష్, ఊషణ అన్వేష్, రాజం మహంత్ కృష్ణ, ముస్త్యాల సంతోష్ కుమార్, భూతగడ్డ రాజ్ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, దరుగుల రమేష్, సిందే శివసాయి, రేండ్ల వేణు, మధుకరన్, బొమ్మగోని శ్రీరామ్, హర్ష, దువ్వాసి విశాల్, దండ సతీష్, బెల్లాల వంశీ, మనోజ్, వినోద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**ప్రొఫెసర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**మేకల సమ్మయ్య యాదవ్, బొడ్డు రవీందర్**



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నియోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమ నాయకులు బొడ్డు రవీందర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణదాసు మారుతి, నీరటి శ్రీనివాసు, దొమ్మేటి వాసు, కొలుగూరి సాయి ,కోడి రామకృష్ణ, కిరణ్ జీ, పాలడుగుల కనకరాజు, ప్రేమ్ కుమార్ , కొమురయ్య హరికృష్ణ తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహణ



**నల్గొండ ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** హాలియా మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి వేడుకలను గురువారం (06-08-2026) ఉదయం 10:30 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన విశిష్ట సేవలను, ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, 4వ వార్డు కౌన్సిలర్ సలహాదారు కడమంచి శ్రీను, 5వ వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్, 8వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎండి మజార్ మోహినుద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్, 12వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్, కో-ఆప్షన్ సభ్యులు చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి, ఎండి రషీద్తో పాటు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శ్రీశైలం, దుబ్బా అనిత పాల్గొన్నారు.


## పేద విద్యార్థులకు అండగా దాతలు





**ధర్మపురి, ఆగష్టు 6, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో పేద విద్యార్థులకు దాతలు అండగా నిలిచారు. గురువారం పట్టణంలో ని పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించి వారి చదువుకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ టీచర్ మాధవి, దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు రమా దేవి సామాజిక కార్యకర్తలు రంగ హరినాథ్, రంగు బుచ్చన్న, పప్పుల శ్రీనివాస్‌ను సంప్రదించారు. వారి విజ్ఞప్తికి స్పందించిన సామాజిక కార్యకర్తలు దాత గుండా మనోజ్ ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి తన తండ్రి గుండా లక్ష్మీ నరహరి జ్ఞాపకార్థం ధర్మపురి న్యూ హరిజనవాడ అంగన్వాడి సెంటర్ మరియు దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రూ.10 వేల విలువైన స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు తదితర విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. దాతల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని వారు తెలిపారు. గుండా మనోజ్ అందించిన సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇదే స్ఫూర్తిగా మరి కొంతమంది దాతలు కూడా ముందుకు వచ్చి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వప్న, టీచర్ మాధవి, దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆసం శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుండి రమాదేవి, వోజ్జల మహేష్ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు అందుకున్న రవీందర్‌కి సన్మానం



**ధర్మపురి, ఆగష్టు 6, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ ఫోటో జర్నలిస్ట్ అవార్డు ఎంపికైన సందర్భంగా గురువారం బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో వడ్లూరి రవీందర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ టౌన్ కన్వీనర్ కొత్తపెల్లి కిషన్, ముత్యపు రాధిక, కన్వీనర్లు దివిటి శ్రీకాంత్, మర్యాల అనుష, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస, బిజెపి ఎండోమెంట్ ధార్మిక సెల్ జగిత్యాల జిల్లా కోకన్వీనర్ కలకోట రాజేష్, ముత్యపు రమేష్, లక్ష్మీ నారాయణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని క్రిసెంట్ కళాశాల

**టీచింగ్ ప్రాక్టీస్ రికార్డులపై విచారణకు ఏబివిపి డిమాండ్**

**బిఎడ్ కళాశాలలపై జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు..**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** క్రిసెంట్ బిఎడ్ కళాశాలలో టీచింగ్ ప్రాక్టీస్, రికార్డుల నిర్వహణలో తీవ్ర అక్రమాలు చోటు చేసుకున్నాయని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) నాయకులు ఆరోపించారు. ఈమేరకు పెద్దపల్లిలోని క్రిసెంట్ బిఎడ్ కళాశాల రికార్డులను స్వాధీనం చేసుకొని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా విద్యాశాఖాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ, 4వ సెమిస్టర్ ఛాత్రోపాధ్యాయులు జిల్లాశాఖ కేటాయించిన ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా 45రోజులు టీచింగ్ ప్రాక్టీస్ పూర్తిచేసి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ధృవీకరణతో రికార్డులను సమర్పించవలసి ఉంటుందన్నారు. అయితే క్రిసెంట్ బిఎడ్ కళాశాలకు చెందిన కొంతమంది ఛాత్రోపాధ్యాయులు టీచింగ్ ప్రాక్టీస్ చేయకుండానే ప్రైవేట్ పాఠశాలల సంతకాలు, ముద్రలతో రికార్డులు సిద్ధం చేశారని తెలిపారు. ఫైనల్ టీచింగ్ ప్రాక్టీసును జిల్లా విద్యాధికారి అనుమతి పొందిన పాఠశాలలో నిర్వహించవలసి ఉండగా, ఆగస్టు 3న సోషల్ మెథడాలజీ విద్యార్థులకు పట్టణంలోని ఒక ప్రయివేటు పాఠశాలలో పరీక్ష నిర్వహించారని, ఆగస్టు 5న అమర్ నగరులోని ప్రాథమిక ఉన్నత ఉర్దూ పాఠశాలలో 30మంది విద్యార్థులకు బయోమెట్రిక్, బయోలాజి సైన్స్ పరీక్ష ఒకేరోజున నిర్వహించడానికి వస్తే, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుమతించలేదని, కేవలం అయిదుగురు విద్యార్థులే పరీక్షకు హాజరు కావడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో క్రిసెంట్ బిఎడ్ కళాశాల అవినీతి బాగోతం బయటపడిందని రాజశేఖర్ స్పష్టం చేశారు. టీచింగ్ ప్రాక్టీస్, హాజరు రికార్డులను తారుమారు చేసి ప్రభుత్వ అధికారులను మోసం చేస్తున్న క్రిసెంట్ బిఎడ్ కళాశాల గుర్తింపును రద్దుచేసి, చర్యలు చేపట్టాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్

**పెద్దపల్లి మాజీఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ఒక దిక్సూచి లాంటివాడని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జయశంకర్ 92వ జన్మదిన వేడుకలను పెద్దపల్లిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం సాగునీరు, తాగునీరు, నిధులు- నియామకాల్లో ఏవిధంగా వివక్షతకు గురి అయ్యిందో ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఈ ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపి గొప్ప నాయకుడుగా ప్రొఫెసర్ జయశంకర్ చరిత్రలో నిలిచిపోయాడన్నారు.1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో జయశంకర్ పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించి యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మనోహర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, బి ఆర్ ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్ర శేఖర్, రేవల్లి స్వామి, బాలసాని ఈశ్వర్ గౌడ్, కిషోర్, కాసిపాక వాసు, మొక్షీం, కుంభం రాజు, బాబా మనోజ్, సంతు, రాకేష్, కుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా "సర్పంచ్ ఎంబడి రమేష్ ఎన్నిక".



**కందుకూరు, ఆగస్టు 06, (ది క్రైమ్ న్యూస్):** కందుకూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సర్పంచ్ మండల కృష్ణ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఎంబడి రమేష్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామ సర్పంచులను ఐక్యంగా తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ దృష్టికి సర్పంచుల సమస్యలను తీసుకెళ్లి, గ్రామాలభివృద్ధికి అవసరమైన నిధులు, సాధన కోసం సమిష్టిగా పోరాడుతానని తెలిపారు.నూతన కమిటీ సభ్యులకు పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేస్తూ, పదవీకాలంలో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## కరీంనగర్ బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సాయిని మల్లేశం

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కి పార్టీ చీఫ్ రామచంద్రరావుకి అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సాయిని మల్లేశం**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించడం పట్ల సాయిని మల్లేశం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు, జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా , రాష్ట్ర స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సాయిని మల్లేశం స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు తగిన కార్యాచరణతో అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తామని తెలిపారు. అలాగే తనకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ మహిళా జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల విద్యార్థినులకు రైల్వే ప్లాట్ ఫామ్ టికెట్ లేదని జరిమానాలు విధించవద్దు

● స్టేషన్ మేనేజర్‌తో జార్జిరెడ్డి పి డి ఎస్ యు, ఏ ఐ ఎస్ ఏ ప్రతినిధుల చర్చ



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 06:** ఖమ్మం రైల్వే స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ప్రభుత్వ మహిళా జూనియర్ & డిగ్రీ కళాశాలకు ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థినులు రాకపోకలు సాగిస్తున్నారు. కళాశాలకు వెళ్లే క్రమంలో రైల్వే స్టేషన్ ఫుట్ పాత్ బ్రిడ్జి ప్లాట్ ఫామ్ మీదగా వెళ్లాల్సిన పరిస్థితి ఉండటంతో అతిత్సాహంతో చట్టాలు మారాయని విద్యార్థినులపై జరిమానాలు విధిస్తున్నారని, గుంజీలు తీయాలని వేధిస్తున్నారని తెలిసిన వెంటనే జార్జిరెడ్డి పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర సమన్వయకర్త జమ్మి అశోక్, జార్జిరెడ్డి పి డి ఎస్ యు జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల మరియు ప్రతినిధి బృందం వెళ్ళి ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్‌ను కలిసి సమస్యపై చర్చించడం జరిగింది. ఉమెన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో చదువుకునే వందలాది మంది విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు అనేక సంవత్సరాలుగా ఈ మార్గాన్ని ఉపయోగిస్తున్నారని, రైల్వే చట్టాలు మారాయి, రూల్స్ మారాయి అంటు కళాశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ప్లాట్ ఫామ్ టికెట్ లేదని కారణం తో విద్యార్థులను ఆపి ఫైన్ కట్టండి అని వేధించటం, కట్టకపోతే గుంజీలు తీపిస్తామని బెదిరించడం ఇవి ఏ చట్టాల కిందికి వస్తాయని ప్రశ్నించారు. రైల్వే స్టేషన్ పక్కన కళాశాలలు నడుస్తున్నప్పుడు విద్యార్థులు ప్లాట్ఫామ్ నుంచి అటువైపు ఇటువైపు దాటటానికి రైల్వే అధికారులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్ కలిసి పాస్ లు అందించాల్సి బాధ్యత రైల్వే చట్టాల్లో ఉంది అని గుర్తు చేశారు. దానితో పాటు ఫుట్ పాత్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి అనేది రైల్వే చట్టాల్లో ఉన్నది అని విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందం ఖమ్మం రైల్వే స్టేషన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థి సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తికి స్టేషన్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే విద్యార్థులపై ఎలాంటి జరిమానాలు విధించకుండా సంబంధిత సిబ్బందికి తగిన సూచనలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఏ, జార్జిరెడ్డి పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల ప్రతినిధి బృందంలో కృష్ణవేణి, హర్షిత, వర్ధిని, అనూష, దివ్య, అఖిల, యక్షిత, స్పందన, సౌమ్య, రాజేశ్వరి, మహమూదా, రుక్సానా, ఉష, కీర్తన, త్రిష, పూజిత, సాయిచరణ్య, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో రోడ్డున పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

● మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు ● మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ● యధావిధిగా కార్మికులతో మధ్యాహ్న భోజన నిర్వహణ కొనసాగించాలి ● దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి





**లక్షెట్టిపేట, ఆగస్టు 06, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం లక్షెట్టిపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులతో నాణ్యమైన భోజనం నిర్వహణ జరుగుతుంది. గత 15, 20 సంవత్సరాలుగా కార్మికులు పని చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలిస్తే ప్రతినెలా 10 వేల రూపాయలు వేతనం చెల్లిస్తామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మికులు అధికారంలోని తెచ్చారు. కానీ నేడు ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వమే మధ్యాహ్న భోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం సరైంది కాదన్నారు గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్న కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కొన్నివేల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ప్రజాపాలనలో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు స్పందించి మధ్యాహ్న భోజన నిర్వహణను యధావిధిగా కార్మికులతోనే కొనసాగించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు కాంతమ్మ, శంకరమ్మ, భాగ్య, పోశమ్మ, లక్ష్మి, మల్లవ్వ, అనసూయ, జానకి, వనిత, వెంకవ్వ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**రామగుండం కమిషనరేట్‌లో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది జయశంకర్ చిత్రపటం వద్ద పూలు ఉంచి తమ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని కొనియాడారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేశారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, 1969 తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని దేశవ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని వివరించారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో నిర్వహించు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. స్వాతంత్ర వేడుకల డయాస్, సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను సిద్ధం చేసి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిపిఐ జిల్లా వ్యాప్త ప్రచార బస్సు జాతా

**పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి**

**జయప్రదం చేయాలని పిలుపు**

CPI ప్రచార జాతా

**కరీంనగర్ టౌన్, ఆగస్టు6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం ప్రజా చైతన్యమే ధ్యేయంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి తలపెట్టిన ప్రచార బస్సు జాతా ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. కరీంనగర్ లోని పద్మనగర్ కేంద్రంగా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ఈ జాతాను జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధనకై ఈ ప్రచార జాతా సాగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు జరిగే ఈ పర్యటనలో పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా సమితి కోరింది. బస్సు జాతా అధికారిక రూట్ షెడ్యూల్ ఆగస్టు 6 నుంచి 7 కరీంనగర్ నగరం, కరీంనగర్ రూరల్ మండలం. ఆగస్టు 8 ఉదయం – మధ్యాహ్నం: సైదాపూర్ మండలం. ఆగస్టు 8 మధ్యాహ్నం – రాత్రి చిగురుమామిడి మండలం. ఆగస్టు 9: చిగురుమామిడి మండలం పూర్తి రోజు ఆగస్టు 10: గన్నేరువరం, తిమ్మాపూర్ మండలాలు. ఆగస్టు 11: మానకొండూరు, శంకరపట్నం మండలాలు. ఆగస్టు 12: హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక మండలాలు. ఆగస్టు 13: విరామం ఆగస్టు 14: గంగాధర, రామడుగు మండలాలు ముగింపు ఉంటాయని అన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాభివృద్ధి

**నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్**



**రామగిరి,ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** నాగారం గ్రామాన్ని అన్ని విధాల రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తామని కమాన్ పూర్ మండలం నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్ అన్నారు. గురువారం నాగారం గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ నాగారంలో పోయిన పనులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. అలాగే అభివృద్ధి పనులకు ప్రతి వాడు సభ్యుడు తమతో ఉండి పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్నాల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అల్లి రామ్మోహన్ తోపాటు సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు సర్పంచ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.

## విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలి

**ఆన్ లైన్ చెల్లింపులకు ముందుగా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి**

**మహేశ్వరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కె నారాయణ రెడ్డి**






**మహేశ్వరం ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువులో రాణించాలని మహేశ్వరం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి బైరగిగూడ సమీపంలో ఉన్న నిషిత ఇంజనీరింగ్ క్యాంపస్ లో జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ సొసైటీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిపి కె నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ దీప డిసిపికి పూల మొక్క బహూకరించి ఘణంఘ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి కె నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరు నేటి సమాజంలో ఆన్లైన్ చెల్లింపులు జరుపుతుండడంతో. ఆన్ లైన్లో నగదు చెల్లించే సమయంలో ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని చెల్లించాలన్నారు. విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయొద్దు అన్నారు. ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రతిజ్ఞ చేయించి టిజిసిఎస్బి వెబ్సైట్ ద్వారా ప్రతిజ్ఞ చేసి సర్టిఫికెట్ పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ జానకి రెడ్డి కందుకూరు సిఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తెలియని వ్యక్తుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

**పెద్దపల్లి షీ టీమ్ సభ్యురాలు స్నేహలత - పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు**



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** తెలియని వ్యక్తుల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని పెద్దపల్లి షీ టీమ్ సభ్యురాలు స్నేహలత సూచించారు. గురువారం రామగుండం సీపీ ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇన్చార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి షీ టీమ్ వారు, ఎన్టీపీసీ, పీటీఎస్ లోని ఎంపీపీఎస్ స్కూల్ విద్యార్థులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పెద్దపల్లి షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, పోక్సో యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది అనే అంశాలతో పాటు విద్యార్థుల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తా, జనసమీకరణ ప్రాంతాలు, కాలేజీల వద్ద షీ టీమ్ నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 లేదా 112 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఆన్‌లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలని, మహిళలు ప్రయాణ సమయంలో టీసేఫ్ యాప్ వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు, షీటీమ్ సభ్యులు స్నేహలత, మౌనిక పాల్గొన్నారు.

## మార్గదర్శకుడు ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం

**మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి**



**ధర్మపురి, ఆగస్టు 16, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. జయశంకర్ గారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రతి ప్రజాప్రతినిధి, ప్రతి అధికారికి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, కౌన్సిలర్లు అయ్యోరి వేణుగోపాల్, ముడుసుల ప్రశాంత్, వేరేవేణి నాగలక్ష్మి, సంగిఆనంద్, చుక్క సంధ్య, చిపిరిశెట్టి రాజేష్, వొజ్జల లక్ష్మణ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కి ఘననివాళులర్పించారు.

## గ్రామంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు

**గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్**



**రామగిరి,ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో పందులు కనిపిస్తే దాని యజమాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు. ఇటీవలే పలువురు గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్‌కు పందుల స్వైర విహారం పై ఫిర్యాదు చేశారు. తమ ఇండ్లలో చొరబడుతున్నాయని తెలిపారు. దీంతో గురువారం రోజున కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో తిరుగుతున్న పందులను పట్టించి వేరే చోటికి తరలించారు. అలాగే గ్రామంలో పందులు విచ్చలవిడిగా తిరిగితే వారి యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సర్పంచ్ ఆదేశాల మేరకు వాటిని పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, సిబ్బంది మంగ సంతోష్ ఉన్నారు.

# తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

## ● బేటీ బచావో బేటీ పడావో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారం -- ప్రతి తల్లి తల్లిపాలను తప్పనిసరిగా అందించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మహిళా అభివృద్ధి, శిశు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖతో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం తాడ్వాయి మండలంలోని ఎర్రపహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం, అలాగే "బేటీ బచావో -- బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా బేబీ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నవజాత శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని తెలిపారు. పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు పట్టించడం ద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. తల్లులు మొదటి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, డబ్బా పాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని సూచించారు. ప్రజా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన బ్రెస్ట్ ఫీడింగ్ క్యాబిన్లను బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సమాజంలో మరింత అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చిన తల్లులకు జిల్లా కలెక్టర్ బేబీ కిట్లను పంపిణీ చేశారు. ఆడబిడ్డ పుట్టుకను కుటుంబాలు ఆనందంగా స్వాగతిస్తూ, బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలో ఈ తరహా బేబీ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, కామారెడ్డి ప్రాజెక్టు ఇన్‌చార్జి సీడీపీవో కవిత, తహసీల్దార్ శ్వేత, వైద్యాధికారి డాక్టర్ కాశీ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, గ్రామ సర్పంచ్ మల్లవ్వ, జిల్లా మహిళా సాధికారత సిబ్బంది, పోషణ్ అభియాన్ సమన్వయకర్త, ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో ఘనంగా గ్రీన్ కార్నివల్

**గ్రీన్ కార్నివల్ వలన ఎంతో ఆనందం కలుగుతుంది**

**విద్యార్థులకు చెట్లను సంరక్షించాలనే అవగాహన పెరగాలి**





**కరీంనగర్ టౌన్, ఆగస్టు6(ది క్రైమ్ న్యూస్):** చెట్లను కాపాడడం, పెంచడం ప్రాథమిక విధిగా భావించాలని తద్వారా సమాజంలో కాలుష్యాన్ని అరికట్టగలమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత అనే గొప్ప సందేశంతో నేడు పాఠశాలలో గ్రీన్ కార్నివల్ కార్యక్రమాన్ని అత్యంత సృజనాత్మకంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించే గ్రీన్ ఎగ్జిబిషన్ వ్యర్థాలతో అద్భుత వస్తువుల తయారీ, మొక్కల ప్రదర్శన, హరిత పోస్టర్లు పర్యావరణ ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలతో కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. పలు అంశాలపై రూపొందించినటువంటి నమూనాలను పోస్టర్లను వారు ఆవిష్కరించారు. విద్యార్థులు ఆకుపచ్చని రంగు దుస్తులలో విచ్చేసి సంబరాలకు వన్నె తెచ్చారు. ప్రాంగణం మొత్తం ఆకు పచ్చని వస్తువులతో అలంకరించి విద్యార్థుల ఉత్సాహాన్ని, ఆనందాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్‌ను పరామర్శించిన బిజెపి నాయకులు

**చదువుల్లో రాణిస్తున్న శ్రీనిధిని సన్మానించిన నాయకులు సునీల్ రెడ్డి, నారాయణరెడ్డి**



**రామగిరి, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ పట్టణంలోని ఆఫోలో రీచ్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరి విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ జర్నలిస్టు ప్రజా క్రాంతి స్టాఫ్ రిపోర్టర్ పెండ్యాల రామ్ కుమార్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్ల నారాయణ రెడ్డి,ఇతర నాయకులు మంథని పట్టణం గాంధీచౌక్ లోని వారి ఇంటికి వెళ్లి గురువారం పరామర్శించారు.. రామ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా మందులను ఖచ్చితమైన సమయాలలో వాడాలని సూచించారు, మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివి అత్యధిక మార్కులు సాధించి ఎఫ్ సెట్లో15వేల ర్యాంక్ సాధించి మంథని జేఎన్టీయూ కళాశాలలోలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఏఐఎంఎల్ లో సీటు సాధించిన రామ్ కుమార్ కూతురు పెండ్యాల శ్రీనిధినిఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో వేరువేరుగా సన్మానించారు. నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్స్ ను శ్రద్ధగా మంచి మార్కులతో చదివి మంచి ప్లేస్మెంట్ తో బయటికి రావాలని ఆశీర్వదించారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బోగోజు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు భాస్కర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు ఆకుల అరుణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, ఎస్టి మోర్చా అధ్యక్షులు హరీష్ రావు లతో అటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు..



**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ముఖ్యంగా తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఆయన సిద్ధాంతపరంగా మార్గనిర్దేశం చేస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ,వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ..




**హుజురాబాద్ ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకుడు కొయ్యడ మధు కుమార్తె అక్షర (8)ను సామాజికవేత్త సబ్బాని వెంకట్ పరామర్శించారు. హస్నాబాద్ నియోజకవర్గం సైదాపూర్ మండలానికి చెందిన కొయ్యడ మధు కుమార్తె అక్షర ప్రస్తుతం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ప్రమాదంలో చిన్నారికి కుడి చేయి, కుడికాలు విరగడంతో ఇప్పటికే ఒక శస్త్రచికిత్స నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సబ్బాని వెంకట్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులను కలిసి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. చికిత్సకు అవసరమైన బి-నెగెటివ్ రక్తాన్ని అందించేందుకు రక్తదాతలను సమన్వయం చేసి రక్తదానం జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. చిన్నారికి అవసరమైన వైద్య సహాయం, ఇతర అవసరాల కోసం కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కొయ్యడ మధు కుటుంబ సభ్యులు సబ్బాని వెంకట్ అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎలిగేడులో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 06 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎలిగేడు గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ.. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ జయశంకర్ సార్ అని కొనియాడారు. జీవితాంతం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధననే ఏకైక లక్ష్యంగా, ఎజెండాగా చేసుకుని ఉద్యమించిన మహనీయుడు ఆయనేనని గుర్తుచేశారు. ఆయన సేవలను స్మరిస్తూ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి, భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ సార్ పేరును నామకరణం చేయడంతో పాటు, ప్రతి ఏట ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన మార్గంలో పయనించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముంజం నరేష్, పంచాయతీ కార్యదర్శి అంజలి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ



**సుల్తానాబాద్, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు రాజక్ నగర్‌లో గత కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లయ్య , కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ,విద్యుత్‌శాఖ ఫోర్‌మెన్ మామిడి శంకరయ్య పటేల్ పాల్గొని ట్రాన్స్‌ఫార్మర్‌ను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ మాట్లాడుతూ, రాజక్ నగర్ కాలనీవాసులు లో వోల్టేజ్ కారణంగా ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఆ సమస్యను గుర్తించి వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇకపై కాలనీలో విద్యుత్ అంతరాయాలు ఉండవని, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుందని కౌన్సిలర్లు ఈసందర్భంగా తెలిపారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించినందుకు కాలనీ ప్రజలు మున్సిపల్ చైర్మన్‌కు, కౌన్సిలర్లకు , విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారం ప్రాథమిక పాఠశాలలో ప్లేట్స్ పంపిణీ



**లక్షెట్టిపేట, ఆగస్టు 06, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని ఎల్లారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పిల్లలకి ఉచితంగా ప్లేట్స్ గ్లాసులు, స్కూల్‌కి రెండు ఫ్యాన్‌లు, ఒకర్యాక్, ఒక కూల్ క్యాన్ ఎల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గొడిశల రాజేశం చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల బంగారు భవిష్యత్ కై, ఉన్నత చదువులకై ప్రతి ఒక్కరు తమ సహకారం అందించాలని కోరారు. గ్రామ ప్రజలకు, విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహం, సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సంస్థ మెంబెర్ ప్రధానోపాధ్యాయురాలు ఉమ, టీచర్ సూర్యనారాయణ, జ్యోతి, వార్డు సభ్యులు ఆశవర్కర్ మమత, ఎఫ్.ఏ.చంద్రమౌళి, పిల్లల తల్లిదండ్రులు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గురువారం తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆచార్య జయ శంకర్ సార్ సేవలను కొనియాడుతూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1969 లో తెలంగాణ ఉద్యమంలో అంతకుముందు, ముల్కీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతో కృషి చేశారని,ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో పుస్తకాలు రచించిన ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు జూన్ 11- 2011న మరణించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్,సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, అకౌంటెంట్ నాగమణి,జూనియర్ అసిస్టెంట్లు జనార్ధన్,రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**లక్షెట్టిపేట, ఆగస్టు 06, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలి ఘటించి ఆయన తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను, నీళ్లు, నిధులు, నియామకాలలో జరిగిన వివక్షను ప్రజలకు స్పష్టంగా వివరించిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో నాటుతూ, జీవితాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన వేసిన పునాదులే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి బాటలు వేసాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి, వార్డు కౌన్సిలర్లు , కొ ఆప్షన్ మెంబెర్స్ , మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామాలే ఆరోగ్యకర సమాజానికి పునాది: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని ఎంద్రియాల్ గ్రామంలో ప్లాస్టిక్ రహిత గ్రామాల ఏర్పాటులో భాగంగా పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, ప్రతి ఇంటికి జ్యూట్ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నేల సారాన్ని దెబ్బతీయడంతో పాటు నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని తెలిపారు. పశువులు ప్లాస్టిక్‌ను తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని, ప్లాస్టిక్‌ను కాల్చడం వల్ల వెలువడే విషపూరిత వాయువులు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం కారణంగా కాలువలు మూసుకుపోయి పారిశుధ్య సమస్యలు, దోమల వ్యాప్తి, వివిధ వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. జ్యూట్ సంచుల వినియోగం పర్యావరణ హితమని, ఇవి పునర్వినియోగానికి అనుకూలంగా ఉండటంతో పాటు ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబం మార్కెట్‌కు వెళ్లేటప్పుడు జ్యూట్ సంచులను తప్పనిసరిగా వినియోగించి, ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ సంచులకు పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, తమ ఇల్లు, గ్రామం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసిన గ్రామాల్లో విజయవంతంగా అమలు చేసి, అనంతరం జిల్లాలోని ఇతర గ్రామాలకు విస్తరించేలా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ చీ గిరి. ఎంపీడీవో. తహసిల్దార్. సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోపాలపురం ప్రాథమిక పాఠశాలకు ముఖ్యమంత్రి రూ.30 లక్షలు మంజూరు

## ● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్







**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** తిరుమలాయపాలెం మండలం గోపాల పురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిస్థితిపై వచ్చిన వార్తకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోపాలపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాఠశాల భవనం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గోపాలపురం ప్రాథమిక పాఠశాల భవనం కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో గతంలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద ఎంపిక చేసి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టలేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరా తన సొంత నిధులు రూ.40 వేల వ్యయంతో తాత్కాలిక షెడ్ నిర్మించి తరగతులు నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. విద్యార్థుల పట్ల ఆమె చూపిన బాధ్యత, అంకితభావాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవా దృక్పథం ఆదర్శప్రాయమని ప్రశంసించారు. గోపాలపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.30 లక్షలు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని చెప్పారు. పాఠశాల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నందున నాణ్యతతో, వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం సిపిఐ పోరాటం: సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో భారత్.. ముప్పులో ప్రజాస్వామ్యం

## ● సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు ● తల్లంపాడులో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 06:** దేశం ప్రస్తుతం సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటోందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజాస్వామ్యం ముప్పులో పడిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు సంపన్న వర్గాలకు సానుకూలంగా మారడంతో పేదలు మరింత పేదలవుతున్నారని ఆయన విమర్శించారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర గురువారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఎర్రజెండాల రెపరెపలు, డప్పుల మోతలు, నినాదాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ... దేశంలో పెరిగిన సంపద కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే బంధీ అయిందని, ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయాయని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి దేశ అప్పు రూ.55 లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం అది రూ.201 లక్షల కోట్లకు చేరిందన్నారు. దేశం ఆర్థికంగా పతన అంచున ఉన్నప్పటికీ, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ధరల నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా పట్టుకోల్పోయిందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యావసర వస్తువులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయాన్ని పూర్తిగా మరిచిపోయిందని, దేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, సాగు చట్టాలు కేవలం అంబానీ, అదానీల వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసుకొచ్చారని, సాగు చట్టాల కారణంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, వీ బి జీ – రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై బుల్లెట్లు ప్రయోగించడం దారుణమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష, నియంతృత్వ విధానాల వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని హేమంతరావు పేర్కొన్నారు. సిపిఐ జాతీయ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, ఈ యాత్రల అనంతరం సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, మహమ్మద్ సలాం, బిజీ క్లైమేట్, అజ్మీర రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల నాయకులు చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఉన్నం బంగారం, చెరుకుపల్లి భాస్కర్, బానోతు రామ్‌కోటి, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పగిళ్ళ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సరళప్రభాకర్‌కి ఘన వీడ్కోలు





**రామగిరి, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):-** రామగిరి మండలం కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రేడ్–2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గౌరీశెట్టి సరళప్రభాకర్ జూలై 31, 2026న ప్రభుత్వ సేవ నుంచి ఉద్యోగ విరమణ పొందారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా పాఠశాలకు సెలవు ప్రకటించడంతో, బుధవారం సాయంత్రం కల్వచర్ల గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గత సంవత్సరం కల్వచర్ల జెడ్పీహెచ్ఎస్ గ్రేడ్–2 గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలిగా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన సరళప్రభాకర్, 11 నెలల పాటు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ప్రగతి, విద్యా ప్రమాణాల పెంపుదల కోసం విశేషంగా కృషి చేశారని వక్తలు కొనియాడారు. దాదాపు 37 సంవత్సరాల సుదీర్ఘ విద్యా సేవలో క్రమశిక్షణ, సమయపాలన, గణిత బోధనలో నైపుణ్యం, విద్యార్థుల పట్ల అంకితభావంతో ఆమె విశిష్ట సేవలు అందించారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఆమె సేవలు పాఠశాలకే కాకుండా గ్రామానికి కూడా చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా రామగిరి ఎంఈఓ ఏ.కొమురయ్య మాట్లాడుతూ, ఉద్యోగ విరమణ అనంతరం సరళప్రభాకర్ సామాజిక సేవలో కొనసాగుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆమె ఉద్యోగానంతర జీవితంఆయురారోగ్యాలతో, కుటుంబసభ్యుల మధ్య సుఖశాంతులతో కొనసాగాలని భగవంతుని ప్రార్థిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ ఎంఈఓఐ విజయ్ కుమార్, ఏఏపీసీ చైర్మన్ బోనగాని హారికగౌడ్, రిటైర్డ్ ఎంఈఓ పి.సంపత్ రావు, రిటైర్డ్ హెచ్ఎం తూమ్ శోభన్ రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హైమావతి, యస్.రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్, డిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్క రాం కిషన్ రావు, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం డి.వనజ, ఉపాధ్యాయులు, కుంట వెంకటేశం, గుండేటి సత్యనారాయణ, రమాదేవి, సత్యవతి, శంకర్, రవి, దేవేందర్, లతో పాటు తోటి ఉపాధ్యాయులు, సరళప్రభాకర్ బంధుమిత్రులు పాల్గొని జ్ఞాపికలు, పూలమాలలతో సత్కరించి తమతో వారికున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. చివరగా కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల నృత్య గీతిక అందరిని ఆకట్టుకుంది.

# గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధుల కీలక పాత్ర

## జెడ్పి డిప్యూటీ సీవో సంజీవరావు





**రామగిరి, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతిని కీలక పాత్ర అని జిల్లా పరిషత్ డిప్యూటీ సివో ఆకుల సంజీవరావు అన్నారు. గురువారం మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలి పోచాలు, పొనగంటి కుమార్, బొంగోలి సదయ్య గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, తదితరులు గ్రామాల్లో కొద్దిచోట్ల లూప్ లైన్లు ఉన్నాయని విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ మరియు త్రాగునీటి పైప్లైన్లు లీకేజీ ఉన్నాయని, అలాగే కొన్నిచోట్ల ట్యాంకులు నిండడం లేదని, సమస్య తెలియజేశారు. అలాగే ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అధికారులను సూచించారు. జెడ్పి డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు మాట్లాడుతూ .. గ్రామాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వపరంగా మూడు నెలల్లో ఉపాధి హామీలో డబ్బులు జమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశం పెడుతూ ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని అన్నారు. అధికారులు అందుబాటులో ఉండి గ్రామాల సమస్యలు తీర్చాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ,ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్, సర్పంచులు పోల్ దాసరి వనిత సాయికుమార్, పల్లె మాధవి నారాయణ, మిషన్ భగీరథ ఏ ఈ ప్రణవ్, పశువైద్యాధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శులు బచ్చల ప్రసాద్, అలీ రామ్మోహన్, సూది రెడ్డి ప్రవళిక, జంజర్ల అమల, అమీనా భాను, ఝాన్సీ, గుమ్మడి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వడ్డెర సంఘం నూతన కమిటీ ఏర్పాటు...



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా వేముల నరేష్, ఉపాధ్యక్షుడిగా వల్లెపు సుదర్శన్, యువజన అధ్యక్షుడిగా బండారి శంకర్, యువజన ఉపాధ్యక్షుడిగా కొమరాజుల సతీష్ బాధ్యతలు చేపట్టారు. సంఘం పెద్దలుగా బత్తుల తిమోతి, వేముల కొండయ్య, గుంజ రాజు, వల్లెపు సంపత్ నియమితులయ్యారు. అలాగే సలహాదారులుగా రామకృష్ణ, బాలకృష్ణ, భూపతి, దుర్గయ్య, శ్రీకాంత్, రవి, వేముల శ్రీను, గాంధీ, వేముల సంపత్, శ్రీనివాస్‌లను కమిటీ ఎంపిక చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘం సభ్యులు పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఇటీవల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం, జీవన వ్యయం భారంగా మారడం వల్ల వడ్డెర కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పిల్లల విద్య, కుటుంబ పోషణ వంటి అవసరాలను తీర్చడం రోజురోజుకు భారంగా మారుతోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వడ్డెరల పని రేట్లను పెంచాలని నూతన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించింది. పెంచిన రేట్లను ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వడ్డెర వర్గ సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే తమ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి సహకరించాలని కోరారు. వడ్డెర కుటుంబాల జీవనోపాధి పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ సహకరించాలని సంఘం నూతన కమిటీ విజ్ఞప్తి చేసింది.

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ఆచరణలో పెట్టి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిరంతర పోరాటం చేసిన గొప్ప మేధావి, విద్యావేత్త, ఉద్యమకారుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సమాజ అభివృద్ధి, విద్యా వికాసం, సామాజిక న్యాయం, ప్రాంతీయ సమానత్వం కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి ప్రజల ఆకాంక్షల సాధనకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తిత్వమని కొనియాడారు. ఆచార్య జయశంకర్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, జిల్లా రెవెన్యూ అధికారి పాండు, బిసి వెల్ఫేర్ నరసయ్య. టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఫిజియో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి. సెక్రటరీ సాయి రెడ్డి. జిల్లా అధికారులు, వివిధ శాఖల అధిపతులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఇంకుడు గుంతలు, నిర్మించు కోవలసిందిగా బాన్సువాడ పురపాలక సంఘ కమీషనర్ గోపు గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంలు) భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ నెలవారి తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గోదాంలో అమలవుతున్న భద్రతా ఏర్పాట్లు, ద్వంద్వ తాళాల విధానం, సీసీటీవీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాల అందుబాటు, సందర్శకుల నమోదు పుస్తకం, భద్రతా రిజిస్టర్ల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈవీఎం గోదాంలో అన్ని భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. గోదాంలో 24 గంటల భద్రత, సీసీటీవీ పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.ఈ తనిఖీలోఅదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. సంబంధిత ఎన్నికల శాఖ అధికారులు, గోదాం ఇన్‌చార్జి, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి చిరు సాయం..



**జమ్మికుంట ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** చిన్ననాటి బాల్యమిత్రుడు అనారోగ్యానికి గురై లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన తన ఆర్థిక పరిస్థితి మెరుగు పడకపోవడంతో తన వంతు సహాయంగా రైల్వేలో విధులు నిర్వహిస్తున్న తుమ్మల చంద్రశేఖర్ బాల్య మిత్రుడికి ఆర్థిక చేయూతనందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల శ్రీరామ్ కు కొంతకాలం క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హాస్పిటల్ లో చికిత్స కోసం దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు చేశాడు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ప్రస్తుతం వైద్య ఖర్చులకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో విషయం తెలుసుకున్న జమ్మికుంట మండలం కొరపెల్లి గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి తుమ్మల చంద్రశేఖర్ తన బాల్యమిత్రుడు నేరెళ్ల శ్రీరామ్ ఇంటికి వెళ్లి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమ వంతు సాయంగా ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

# స్పోర్ట్స్

# ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది. ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది. ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది. సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్




కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు. తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే ఉంది. రూ. 14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.

## శుభమన్ గిల్ ఖాతాలో మరో రికార్డు

గుజరాత్ టైటాన్స్ సారథి శుభమన్ గిల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సరికొత్త రికార్డు సృష్టించాడు. 3 వేల పరుగులు పూర్తి చేసుకున్న పిన్న వయస్కుడిగా నిలిచాడు. కేవలం 24 ఏళ్ల 215 రోజుల్లో గిల్ ఈ ఘనత సాధించాడు. తద్వారా రన్‌మెషిన్, %=జదీ% స్టార్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును ఈ యువ క్రికెటర్ బద్దలు కొట్టాడు. విరాట్ మూడువేల పరుగుల మార్క్‌ను 26 ఏళ్ల 186 రోజుల్లో సాధించాడు. ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో శుభమన్ గిల్ మరో రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 3000 పరుగులు సాధించిన రెండవ భారతీయ ఆటగాడిగా గిల్ నిలిచాడు. కేఎల్ రాహుల్ 80 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని సాధించగా.. గిల్ 94 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఇటీవల భారత జట్టులో కీలక ఆటగాడిగా మారిన శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ప్రదర్శన, నిలకడయిన ఆటతో రికార్డులు తిరగరాస్తున్నాడు. ఇదే అతడిని ప్రముఖ క్రికెటర్ల సరసన చేరేలా చేసింది. తక్కువ ఇన్నింగ్స్‌లో 3,000 పరుగుల మైలురాయిని చేరుకోవడంలో క్రిస్ గేల్, కేఎల్ రాహుల్, జోస్ బట్లర్ వంటి వారి సరసన నిలిపింది. గిల్ ఐపీఎల్‌లో రాణించడమే కాకుండా, దేశం తరఫున ఆడే సిరీస్‌లలో సైతం అద్భుతమైన ఆటతో తాజాగా టీ20ల్లో 4వేల పరుగుల మైలురాయిని కూడా అధిగమించాడు. 2022లో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ తరఫున అరంగేట్రం చేసిన అతను ఆ జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు. ఇప్పటివరకు గుజరాత్ తరఫున గిల్ 1,500 పరుగులు చేశాడు. గుజరాత్ జట్టు విజయానికి కీలకమైన ఇన్నింగ్స్, మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనలతో దూసుకెళ్తున్నాడు. ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్‌కు వెళ్లడంతో ఈ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా స్వీకరించాడు.







## వన్డే వరల్డ్ కప్ రేసులో భువీ, షమీ

టీమిండియా సీనియర్ పేసర్లు భువనేశ్వర్ కుమార్ , మహమ్మద్ షమీలు 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుంటారా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు వారికి ఆ సామర్థ్యం ఉందని పేర్కొంటున్నారు. మరికొందరేమో అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగం కావాలంటే వీరిద్దరూ రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్లు ఆడటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయాలో భువీ కీలక పాత్ర పోషించినప్పటికీ, కేవలం టీ20లలో 4 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం కావడం సాధ్యపడదన్నాడు. భువనేశ్వర్ జనవరి 2024 నుంచి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, అలాగే డిసెంబర్ 2023 నుంచి లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడలేదని చోప్రా గుర్తు చేశాడు. వన్డే క్రికెట్‌లో మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయడంతో పాటు 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పాడు. అందుకు తగిన ఫిట్‌నెస్ సాధించాలంటే రంజీ మ్యాచ్‌లు ఆడటం తప్పనిసరి అని విశ్లేషించాడు. బీసీసీఐ సెలెక్టర్లు భువీని వరల్డ్ కప్ రేసులో ఉంచాలనుకుంటే, ఇప్పటి నుంచే అతడిని జట్టులోకి తీసుకుని వరుస సిరీస్‌లలో అవకాశం ఇవ్వాలని సూచించాడు. మరోవైపు, మహమ్మద్ షమీ పరిస్థితి భువీ కంటే కాస్త మెరుగ్గా ఉందని చోప్రా పేర్కొన్నాడు. షమీ ఇటీవలే రంజీ ట్రోఫీలో పాల్గొని 37 వికెట్లు పడగొట్టాడని, త్వరలో దులీప్ ట్రోఫీలో కూడా ఆడనున్నందున అతనికి ఫిట్‌నెస్ పరంగా మెరుగైన అవకాశం ఉందని చెప్పాడ. అయినప్పటికీ, ఐపీఎల్‌లో వ్యక్తిగత ప్రదర్శనల విషయానికి వస్తే షమీ కంటే భువనేశ్వర్ కుమారే కొంత ముందంజలో ఉన్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ ద్వారా టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనలపై స్పష్టత వస్తుందని ఆకాశ్ చోప్రా అన్నాడు. సెలెక్టర్లు ఈ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉందని, అసలు ఇద్దరినీ తీసుకోకపోతే వారి కెరీర్ ముగిసినట్లేనని వివరించాడు. కాగా, భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరిగా జనవరి 2022లో వన్డే ఆడగా, షమీ చివరిసారిగా గతేడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించాడు.




## ఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ..

క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వన్డే, టీ20లతో పోలిస్తే టెస్టుల్లో మ్యాచులు గెలవడం భిన్నం. ఆట సాగే ఐదు రోజులు ఆధిపత్యం చలాయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒక్కోసారి ఒక సెషన్ ఆట గమనాన్నే మార్చేస్తుంది. అయితే కొందరు సారథులు మాత్రం.. జట్టుకు వరుసగా విజయాలు అందిస్తూ రికార్డులు క్రియేట్ చేశారు. వెస్టిండీస్‌తో రెండో టెస్టులో గెలవడం ద్వారా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. తన జట్టును 8 వరుస ఓటముల తర్వాత విదేశీ గడ్డపై టెస్టు మ్యాచులో గెలిపించాడు. ఈ జాబితాను పరిశీలిస్తే, భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఏకంగా 40 టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో రన్ మెషిన్.. ఆసియాలోనే అత్యంత విజవంతమైన సారథిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 27 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ 26 విజయాలతో మూడో స్థానంలో నిలవగా, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 21 విజయాలతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య (18), మహేల జయవర్ధనే (18) సంయుక్తంగా తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలో భారత్.. 12 టెస్టు మ్యాచులలో విజయం సాధించింది.

## డిఆర్ఎస్ అప్పీల్ ను చూడకుండా కుల్దీప్ సేన్ ను అడ్డుకున్న రియాన్ పరాగ్..!

ప్రస్తుతం జరుగుతున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024, 24వ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ కు చెందిన రియాన్ పరాగ్, కుల్దీప్ సేన్ మధ్య మైదానంలో ఒక ఫన్నీ ఇన్సిడెంట్ జరిగింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. గుజరాత్ టైటాన్స్ ఉత్కంఠభరితమైన మ్యాచ్ లో చివరి బంతి వరకు మ్యాచ్ ను తీసుకొచ్చి విజయాన్ని అందుకుంది. గుజరాత్ టైటాన్స్ లక్ష్య ఛేదనలో తొమ్మిదో ఓవర్ లో.. గుజరాత్ బాట్స్మెన్ సాయి సుదర్శన్ స్కూప్ షాట్‌కు ప్రయత్నించాడు. అది తప్పిపోయిన బంతి అతని ప్యాడ్ లను తాకింది. కుల్దీప్ సేన్ వెంటనే అప్పీల్ చేసినా అంపైర్ కదలకుండా ఉండిపోయాడు. దాంతో కెప్టెన్ సంజూ శాంసన్ వెంటనే రివ్యూను ఎంచుకున్నాడు. ఇక రీప్లేలను పరిశీలిస్తున్నప్పుడు., పిచ్ కి దగ్గరగా నిలబడిన పరాగ్ , ఊహించని విధంగా సేన్ స్క్రీన్ ను చూడకుండా అడ్డుకున్నాడు. రివ్యూ ఫలితాన్ని చూసే అవకాశాన్నికుల్దీప్ సేన్ కి నిరాకరించాడు. 'తూ మత్ దేఖ్, తు మత్ దేఖ్' (మీరు చూడకండి, మీరు చూడకండి) అని పరాగ్ చెప్పడం అక్కడ క్లియర్ గా కనిపించింది. 197 పరుగుల టార్గెట్ ను గుజరాత్ టైటాన్స్ తన ఇన్నింగ్స్‌లో మొదటగా కాస్త నెమ్మదిగా ఇన్నింగ్స్ ని ఆరంభించి., రానురాను స్పీడ్ పెంచడంతో చివరకి విజయాన్ని అందుకున్నారు. ఇకపోతే, ఆఫ్ఘనిస్తాన్ ఆల్-రౌండర్ రషీద్ ఖాన్ కేవలం 11 బంతుల్లో అజేయంగా 24 పరుగులు చేసి, మ్యాచ్ చివరి బంతికి బౌండరీతో ప్రేక్షకులకి థ్రిల్లింగ్ విక్టరీని అందించాడు. ఇక రషీద్ ఖాన్ ఆల్ రౌండ్ ప్రదర్శనకు, అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దింతో ఈ సీజన్ లో రాజస్థాన్‌కు మొదటి ఓటమిని చవి చూసింది.

## టామ్ బాంటన్ నయా రికార్డు

లండన్: ఐపిఎల్ వేలంలో అన్‌సోల్డ్‌గా ఓ ఇంగ్లండ్ ఆటగాడు అద్భుతం చేశాడు. ఎన్నో ఆశలతో ఐపీఎల్లో ఆడాలనుకున్న నిరాశే మిగిలిన టామ్ బాంటన్ బ్యాట్ ఝులిపించి పరుగుల వరద పారించాడు. ప్రస్తుతం సోమర్‌సెట్‌తె జరిగిన కౌంటీ డివిజన్1 మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఈ స్టార్ ప్లేయర్.. ఏకంగా 150 సంవత్సరాల రికార్డును బ్రేక్ చేశాడు. కౌంటీడివిజన్‌లో అత్యధిక స్కోరు నమోదు చేశాడు. అతను వోర్సెస్టర్‌షైర్‌పై ఈ అద్భుతమైన ఫీట్ సాధించాడు. 381 బంతుల్లో 344 పరుగులు.. రెండో రోజు ముగిసే సమయానికి, టామ్ బాంటన్ 381 బంతులు ఎదుర్కొని 53 ఫోర్లు, 1 సిక్సర్ సహాయంతో 344 పరుగులు చేశాడు. అతను ఇప్పటి వరకు మొత్తం 496 నిమిషాలు బ్యాటింగ్ చేశాడు.

# శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయం

శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. సరిగ్గా వామప్ మ్యాచ్‌కు ముందు రోజు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయమైంది. నెట్ సెషన్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. శుభ్‌మన్ గిల్ బొటన వేలికి బంతి బలంగా తాకింది. దాంతో నొప్పితో శుభ్‌మన్ గిల్ విలవిలాడాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఆపేసి ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స చేయించుకున్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ ఫార్మాట్‌కు సిద్ధమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2027లో భాగంగా రెండు టెస్టుల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లింది. మంగళవారమే అక్కడికి చేరుకున్న భారత్.. బుధవారమే తమ సన్నహకాలను ప్రారంభించింది. గురువారం నెట్ సెన్సేషన్‌లో శుభ్‌మన్ గిల్ తీవ్రంగా బ్యాటింగ్ సాధన చేశాడు. అయితే బొటన వేలికి గాయం కావడంతో మెడికల్ సాయం తీసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ గాయం పెద్దదా? చిన్నదా? అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో దేశవాళీ పేస్




సెన్సేషన్ అకిబ్ నబీకి తొలిసారి టీమిండియా పిలుపు దక్కింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో సరాన్ష్ జైన్ జట్టులోకి వచ్చాడు. శుక్రవారం నుంచి శ్రీలంక ఎలెవన్‌తో కొలంబో వేదికగా భారత జట్టు మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ సన్నాహక మ్యాచ్‌కు గిల్ దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆగస్ట్ 15 నుంచి తొలి టెస్ట్ ప్రారంభం కానండగా.. ఆగస్ట్ 23 నుంచి రెండో టెస్ట్ జరగనుంది. ఈ రెండు టెస్టుల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే..ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు ముఖ్యం. శుభ్‌మన్ గిల్ దూరమైతే భారత విజయవకాశాలపై ప్రభావం పడనుంది. ప్రస్తుతం జట్టులో అత్యంత నిలకడగా టెస్ట్‌ల్లో రాణించే ఏకైక బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మాత్రమే.

# ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 06:** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ. 1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం-భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ. 50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ. 3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ. 1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ. 5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందించిందని, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలు చేయని విధంగా తెలంగాణ లో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ. 6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. పాలేరుప్రాంతంలో భూ రీ-సర్వే చేపట్టామని, పరిశీలించి అర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్ లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చే ప్రభుత్వంగా ముందుకు సాగుతామని, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్‌వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

## ● తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బోనాలు ప్రతీక: అధినేత వి. నరేందర్ రెడ్డి





**సుల్తానాబాద్, ఆగస్టు 6(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులచే బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా భావించే బోనాల పండుగను ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తారని తెలిపారు. కుటుంబాలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యంతో విరాజిల్లాలని అమ్మవారిని ప్రార్థిస్తారని పేర్కొన్నారు. గతంలో హైదరాబాదుకే పరిమితమైన బోనాల పండుగకు, స్వరాష్ట్రంలో లభించిన గుర్తింపు వల్ల ప్రభుత్వం దీనిని అధికారిక రాష్ట్ర పండుగగా గుర్తించిందని గుర్తుచేశారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో, అందంగా అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్తారని వివరించారు. ఈ ఉత్సవాల్లో పోతరాజు నృత్యాలు, డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ పండుగ, తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే పాఠశాలలో ప్రతిఏటా బోనాల వేడుకలను నిర్వహించి వారిని చైతన్యపరుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజు, అమ్మవారి వేషధారణలలో మెరిసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణమంతా డప్పు చప్పుళ్లు, జానపద నృత్యాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుల్మోహార్ కాలనీలో 'వన్ డే - వన్ వార్డ్' కార్యక్రమం.. గచ్చిబౌలి అభివృద్ధిపై సమీక్ష



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్మోహార్ కాలనీలో నిర్వహించిన 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమంలో భాగంగా కాలనీల్లో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గురువారం సమగ్ర సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్, సిఎంసి వివిధ శాఖల అధికారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ 'వన్ డే -- వన్ వార్డ్' కార్యక్రమం ద్వారా ప్రజలు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు నేరుగా అధికారులకు తమ సమస్యలు వివరించే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాలనీల్లోని రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, వర్షపు నీటి పారుదల, పారిశుధ్యం వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరినట్లు చెప్పారు. అసంపూర్తిగా ఉన్న పనులకు వెంటనే నిధులు మంజూరు చేసి, ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు వెల్లడించారు. గచ్చిబౌలి డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదలతో పాటు పార్కులను ఆధునిక హంగులతో అభివృద్ధి చేసి, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు సేదతీరేలా అన్ని వసతులతో కూడిన ఆహ్లాదకరమైన పార్కులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అసంపూర్తిగా ఉన్న నాలాల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రతి కాలనీలో పార్కుల అభివృద్ధి, సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు పరిశుభ్రమైన, ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి ఇంటి ఆవరణలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వర్షపు నీటిని సంరక్షించాలని, తడి చెత్త--పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. గచ్చిబౌలి వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంసి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, జలమండలి శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం పటాన్ చేరులో ఘనంగా జయంతి వేడుకలు

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్ చేరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్ చేరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని మతాల సారాంశం ఒక్కటే

**బొల్లారంలో ఎలిం పవర్ చర్చిని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్) పఠాన్ చేరు:** అన్ని మతాల సారాంశం ఒక్కటేనని పటాన్ చేరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చేరు నియోజకవర్గం బొల్లారం డివిజన్ బిసి కాలనీలో నూతనంగా నిర్మించిన ఎలిం పవర్ చర్చిని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం శాంతి, ప్రేమ, మానవత్వమేనని పేర్కొన్నారు. మతాలు వేర్వేరు అయినప్పటికీ వాటి అంతిమ లక్ష్యం సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించడమేనని అన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఐక్యత, సామాజిక సౌభ్రాతృత్వం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పటాన్ చేరు నియోజకవర్గంలో మతసామరస్యం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చర్చి ప్రతినిధి చంద్రప్ప, స్థానిక ప్రముఖులు, క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

**అన్ని శాఖల సమన్వయంతో వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ఆగస్టు 15న ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు.వేదిక, అతిథుల సీటింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారి కి కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు, జాతీయ భావనను పెంపొందించేలా విద్యార్థులతో దేశభక్తిని చాటే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ,సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ యన్ వై గిరి. డి ఆర్ వో దామోదర్ రెడ్డి , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్‌లో ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు**



**సుల్తానాబాద్, ఆగస్టు06(ది క్రైమ్ న్యూస్):** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతీక, తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను సుల్తానాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధననే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా చేసుకుని ఉద్యమించిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ సార్ స్ఫూర్తిని అందించాలనే సంకల్పంతో ఆయన జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో చేర్చిన ఘనత కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సార్ గౌరవార్థం వ్యవసాయ విశ్వ విద్యాలయానికి, భూపాలపల్లి జిల్లాకు ఆయన పేరును నామకరణం చేయడంతో పాటు, ప్రతి ఏడాది ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. జయశంకర్ సార్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని నేతలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ సర్పంచ్ బోయిని రాజ మల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, నాయకులు దయాకర్, క్యాదాసి చంద్రమౌళి, ములుగురి అంజయ్య, శీలం శంకర్, గుర్రాల శ్రీనివాస్, కోయడం అరుణ్, గుడిపాటి శ్రీనివాస్, కలవల ఓదేలు, బోయిన శ్రీనివాస్, వేయికళ్ల నరేందర్, శేఖర్, సరేష్, పొన్నం సంపత్, కుమార్ బాబు, తాత సదానందం, కనవేని సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘన నివాళి



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్ పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన మేధోబలం, సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని అన్నారు. సమాజం పట్ల ఆయనకు ఉన్న అంకితభావం, నిబద్ధత, ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.

# పోచమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొన్న బైరి ప్రశాంత్ గౌడ్...



**కుత్బుల్లాపూర్, కొంపల్లి, ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** కొంపల్లి డివిజన్--288 పరిధిలోని ఊరచెరువు వద్ద ఉన్న శ్రీపోచమ్మ తల్లి ఆలయంలో గురువారం వైభవంగా నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో మేడ్చల్--మల్కాజగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెంటయ్య, దుర్గయ్య గౌడ్, మధు గౌడ్, రమేష్ ముదిరాజ్, అనిల్ ముదిరాజ్, వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్ రావు, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజి



## స్నానంతోనే సంరక్షణ

చలికాలం.. చర్మానికి గడ్డుకాలం. చల్లని గాలులతో చర్మ ఆరోగ్యం పాడవుతుంది. చర్మాన్ని సంరక్షించుకోవడం కూడా.. కష్టంగా మారుతుంది. అందుకే, స్నానం చేసే సమయంలో కొన్ని చిట్కాలు పాటిస్తే.. శీతాకాలంలోనూ చర్మం మెరిసిపోతుంది. చలికాలం అనగానే అందరూ వేడినీటి స్నానానికే మొగ్గు చూపుతారు. కానీ, వేడినీళ్లు చర్మానికి హాని కలిగిస్తాయి. శరీరంలోని తేమను తొలగిస్తాయి. కాబట్టి, గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయండి. అది కూడా 10 నిమిషాలకు మించకుండా చూసుకోండి. స్నానపు నీటిలో కొద్దిగా తేనె లేదా కొబ్బరి నూనె లాంటి హైడ్రేటింగ్ పదార్థాలను కలపడం ద్వారా.. తేమ త్వరగా కోల్పోకుండా ఉంటుంది. ఇక స్నానానికి సబ్బులకు బదులుగా బాడీ వాష్‌లను ఎంచుకోవడం మంచిది. ఎందుకంటే, సబ్బును ఎంత ఎక్కువగా ఉపయోగిస్తే.. చర్మం అంతగా పొడిబారుతుంది. అదే సమయంలో.. బాడీ వాష్‌లు చర్మానికి తేమను అందించే గుణాన్ని కలిగి ఉంటాయి. ఇక, బాత్ స్క్రబర్‌లు, బాడీ బ్రష్‌లు కూడా చర్మానికి హాని కలిగిస్తాయి. వాటిని పక్కన పెట్టేయాల్సిందే! తలస్నానం తర్వాత జుట్టుకు కండిషన్ అప్లయి చేయండి. ఇతర కాలాలతో పోలిస్తే.. చలికాలంలో జుట్టు పొడిగా మారుతుంది. కాబట్టి, షాంపూ తర్వాత కండిషనర్ వాడండి. స్నానం పూర్తయిన వెంటనే.. బాడీ మొత్తం మాయిశ్చరైజ్ చేసుకోవాలి. చర్మం తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్‌ను అప్లయి చేస్తే.. తేమ ఎక్కువ సమయంపాటు నిలిచి ఉంటుంది. చర్మాన్ని చికాకు పెట్టే దుస్తులను దూరం పెట్టాలి. చాలామంది రాత్రిపూట ఉన్ని స్వెటర్‌లను డైరెక్టుగా వేసుకుంటారు. బదులుగా.. కాటన్ దుస్తులు ధరించి, వాటిపైన స్వెటర్ తొడుక్కోండి. ఎందుకంటే, ఉన్ని.. చర్మాన్ని చికాకు పెట్టడంతోపాటు పొడిగా మార్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి చిట్కాలతో.. చలికాలంలోనూ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

## పెరుగులో కిస్మిస్‌లను వేసి నానబెట్టి తినండి..

### ఎన్నో అద్భుతమైన లాభాలు కలుగుతాయి..!

పెరుగును మనం రోజూ తింటూనే ఉంటాం. చాలా మందికి భోజనం చివర్లో పెరుగును తినకపోతే భోజనం చేసిన ఫీలింగ్ కలగదు. అందులో భాగంగానే పెరుగును ఇష్టంగా తింటుంటారు. ఇక కిస్మిస్‌లను కూడా మనం తరచూ వాడుతూనే ఉంటాం. వీటిని నేరుగా తింటారు లేదా స్వీట్ల తయారీలో ఉపయోగిస్తారు. అయితే పెరుగులో కిస్మిస్‌లను కలిపి కాసేపు నానబెట్టి ఆ తరువాత తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగు కిస్మిస్ మిశ్రమం అద్భుతమైన కాంబినేషన్‌గా పనిచేస్తుందని వారు అంటున్నారు. ఈ మిశ్రమంలో అనేక పోషకాలు ఉంటాయి. దీన్ని తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## జీడిపప్పుతో పాలను ఇలా తయారు చేసి రోజూ తాగండి..



### ఎన్నో లాభాలు కలుగుతాయి..!

జీడిపప్పును మనం తరచూ తింటూనే ఉంటాం. వీటిని తీపి పదార్థాల తయారీలో వాడుతారు. మసాలా వంటకాల్లోనూ జీడిపప్పును వేస్తుంటారు. దీని వల్ల వంటకాలకు చక్కని రంగు, రుచి వస్తాయి. జీడిపప్పును నేరుగా లేదా వేయించుకుని కూడా తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటుంది. అయితే ఈ పప్పును తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. కనుక రోజూ ఈ పప్పును గుప్పెడు మోతాదులో తినాలని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే జీడిపప్పును నేరుగా కాకుండా వీటితో పాలను తయారు చేసి కూడా తీసుకోవచ్చు. జీడిపప్పు పాలు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. అనేక పోషకాలను అందిస్తాయి. జీడిపప్పు పాలను రోజూ ఒక కప్పు మోతాదులో ఉదయం తాగుతుంటే ఎంతో మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. జీడిపప్పును రోజూ నేరుగా తినలేమని అనుకునేవారు వీటితో పాలను తయారు చేసి రోజూ తాగితే ఎంతో లాభం ఉంటుందని అంటున్నారు.

హైబీపీ ఉన్నవారికి..

జీడిపప్పుల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక జీడిపప్పు పాలను రోజూ సేవిస్తుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. జీడిపప్పులో మెగ్నిషియం, పొటాషియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి బీపీని నియంత్రిస్తాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

జీడిపప్పులో మెగ్నిషియం, కాపర్, విటమిన్ కె, క్యాల్షియం, విటమిన్ డి అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతాయి. కనుక ఈ పాలను రోజూ తాగుతుంటే ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

కంటి ఆరోగ్యానికి.. జీడిపప్పులో లుటీన్, జియాజాంతిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లలోని కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు రాకుండా చూసుకోవచ్చు. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. జీడిపప్పు పాలలో కాపర్ అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. జీడిపప్పు పాలలో జింక్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. జీడిపప్పు పాలలో అధికంగా ఉండే ఐరన్, కాపర్ ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది.

ఇలా తయారు చేయాలి..

ఇక జీడిపప్పు పాలను ఇంట్లోనే ఎంతో సులభంగా తయారు చేసుకోవచ్చు. బయట మార్కెట్‌లో లభించే జీడిపప్పు పాలను తాగాల్సిన పనిలేదు. జీడిపప్పు పాలను తయారు చేసేందుకు గాను 1 కప్పు జీడిపప్పు, 4 కప్పుల నీళ్లు, పప్పును నానబెట్టేందుకు మరి కొన్ని నీళ్లు, చిటికెడు సముద్రపు ఉప్పు, ఒక టీస్పూన్ తేనె (రుచి కోసం) తీసుకోవాలి. ముందుగా జీడిపప్పును నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. లేదా కనీసం 4 గంటలపాటు అయినా నానబెట్టాలి. తరువాత వాటిని తీసి 4 కప్పుల నీళ్లను పోసి అందులోనే ఉప్పు, తేనె వేసి కలిపి ఆ మిశ్రమాన్ని బ్లెండర్‌లో వేసి మెత్తగా పట్టుకోవాలి. దీంతో క్రీమ్ లాంటి మెత్తని పేస్ట్ లా ఉండే పాలు రెడీ అవుతాయి. అవసరం అనుకుంటే ఇంకొన్ని నీళ్లను కలుపుకోవచ్చు. ఇలా జీడిపప్పు పాలను తయారు చేసి గాలి చొరబడని సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ పాలను తాగవచ్చు. ఈ పాలను ఉదయం బ్రేక్ ఫాస్ట్ అనంతరం సేవిస్తే ఎంతో ఫలితం ఉంటుంది. ఇలా జీడిపప్పు పాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..?


### రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?

మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

ఫైబర్ వల్ల కలిగే లాభాలు..

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..



ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# మార్కెట్

## సెబీ కొత్త చీఫ్‌గా తుహిన్ కాంత పాండే నియామకం

%ాజుదీ× ఎష్ట్రఅవట% ఎ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' నూతన సారథిగా (%ాజుదీ× ఎష్ట్రఅవట%) తుహిన్ కాంత పాండే (%ఙబష్ట్రఅఅ ఖుఞ్ఝ ాఖఅనవఎ%) నియమితులయ్యారు. ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా (%=వజవఅబవ ావఎతీమ్ఖుతీఎ%) పని చేస్తున్న ఆయనకు సెబీ చీఫ్ బాధ్యతలు అప్పగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర నియామకాల కమిటీ గురువారం ఇందుకు ఆమోదం తెలిపింది. కాగా, ప్రస్తుతం సెబీ చీఫ్‌గా ఉన్న మాధాబీ పురీ బుచ్ (%మీఖునష్ట్రుఎఅ ాబతీఅ దీబఎష్ట్ర%) మూడేళ్ల పదవీ కాలం నేటితో (ఫిబ్రవరి 28తో) ముగియనుంది. ఈ నేపథ్యంలో తుహిన్ కాంత పాండేను సెబీ కొత్త చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది. తుహిన్ కాంత పాండే 1987 బ్యాచ్ సీనియర్ ఐఏఎస్ అధికారి. ఆయన గతంలో ఆర్థిక కార్యదర్శిగా, రెవెన్యూ కార్యదర్శిగా పనిచేశారు. ఎయిరిండియా ప్రైవేటీకరణలో పాండే కీలక పాత్ర పోషించారు. తుహిన్ కాంత పాండేకు ఫైనాన్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో విస్తృత అనుభవం ఉంది. రానున్న మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. ఇక ఇప్పటి వరకూ సెబీకి చీఫ్‌గా వ్యవహరించిన మాధాబీ పూరీ బుచ్‌ను కేంద్రం 2022 ఫిబ్రవరి 28న నియమించిన విషయం తెలిసిందే. దీంతో ఆమె అదే ఏడాది మార్చి 2వ తేదీన బాధ్యతలు స్వీకరించారు. సెబీకి ఓ మహిళ చైర్మన్‌గా నియామకం కావడం ఇదే తొలిసారి. మాధవి గతంలో ఐసీఐసీఐ సెక్యూరిటీస్ హెడ్‌గా సేవలందించారు. 2017 నుంచి 2021 మధ్య కాలంలో సెబీ పూర్తి స్థాయి మెంబర్‌గా పని చేశారు. సెబీ చీఫ్‌గా ఆమె పదవీ కాలం నేటితో ముగియనుంది.




## పారిశ్రామికానికి బ్రేక్.. మూడు నెలల కనిష్ఠానికి పడిపోయిన వృద్ధి

### సెప్టెంబర్‌లో 4 శాతానికి పరిమితం..

న్యూఢిల్లీ : పారిశ్రామిక రంగానికి మళ్లీ బ్రేకులుపడ్డాయి. గనులు, తయారీ రంగంలో నెలకొన్న స్తబ్దత కారణంగా గత నెలకుగాను పారిశ్రామిక రంగంలో వృద్ధి మూడు నెలల కనిష్ఠ స్థాయి 4 శాతానికి పడిపోయింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 3.1 శాతంతో పోలిస్తే పెరిగినప్పటికీ వరుస నెలల్లో నమోదైన వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయింది. గత మూడు నెలల్లో ఇంత తక్కువగా వృద్ధిని నమోదు చేసుకోవడం ఇదే తొలిసారి. కేంద్ర గణాంకాల శాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి. గనులు రంగంలో వృద్ధి మైనస్ 0.4 శాతానికి పడిపోగా, తయారీ రంగం కాస్త పుంజుకున్నప్పటికీ మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. అలాగే ఆగస్టు నెల పారిశ్రామిక గణాంకాలను 4 శాతం నుంచి 4.1 శాతానికి సవరించింది కేంద్ర ప్రభుత్వం. సెప్టెంబర్ నెలలో వెల్లడైన తాజా గణాంకాలు.. దేశీయ డిమాండ్ తగ్గడం, ప్రపంచ ఆర్థిక అనిశ్చిత పరిస్థితులతోపాటు, రంగాలకు సంబంధించిన సవాళ్ల మధ్య పారిశ్రామిక కార్యకలాపాల్లో నిస్తేజం నెలకొన్నదని పేర్కొంది. దేశీయ పారిశ్రామిక ప్రగతిలో 78 శాతం వాటా కలిగిన తయారీ రంగం 4.8 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. అలాగే ఆగస్టు నెలలో ఇది 3.8 శాతంగా ఉన్నది. గనుల రంగంలో వృద్ధి −0.4 శాతానికి పడిపోయింది. క్రితం ఏడాది ఇదే నెలలో 0.2 శాతంగావున్న వృద్ధి, ఈ ఏడాది ఆగస్టులో 6.6 శాతంగా నమోదైంది. ఆ



మరుసటి నెలలో ప్రతికూలానికి పడిపోవడం విశేషం. దేశవ్యాప్తంగా ఆకాల వర్షాలు కురియడం వల్లనే వృద్ధి జారుకున్నదని కేంద్రం విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్/నిర్మాణ రంగ పరికరాలు, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగాలు ఆశాజనక పనితీరు కనబరిచాయి. కానీ, ప్రైమరీ గూడ్స్, కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ మాత్రం ప్రతికూలానికి పడిపోయాయి.

తొలి ఆరు నెలల్లోనూ అంతే

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో మసకబారిన పారిశ్రామిక ప్రగతి అటు రెండో త్రైమాసికంలోనూ అంతంత మాత్రంగానే నమోదు చేసుకున్నది. మొత్తంగా ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 3 శాతానికి పరిమితమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో నమోదైన 4.1 శాతంతో పోలిస్తే భారీగా పడిపోయింది.

# తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో అధికారులు పిలుపు

**మేడ్చల్, ఆగస్టు 6( ది క్రైమ్ న్యూస్):** శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే తొలి రక్షణ కవచమని, ప్రతి తల్లి ప్రసవమైన వెంటనే బిడ్డకు మొదటి పాలు (కొలస్ట్రం) అందించాలని అధికారులు సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగుల ఒ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కుత్బుల్లాపూర్ ప్రాజెక్ట్ మహిళా ప్రాంగణం కమ్యూనిటీ హాల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏడో నెలలోకి ప్రవేశించిన చిన్నారులకు సామూహికంగా అన్నప్రాశన నిర్వహించగా, మూడేళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యంపై వైద్య, సంక్షేమ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆ తర్వాత ఏడో నెల నుంచి తల్లిపాలతో పాటు అదనపు పోషకాహారం ప్రారంభించాలని సూచించారు. తల్లిపాల ద్వారా శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతపై ఆరోగ్య శాఖ,





ఐసీడీఎస్ సిబ్బంది నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రసవం జరిగిన వెంటనే శిశువుకు కొలస్ట్రం అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని, సమాజంలో ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించేలా అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తల్లిపాల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి, డీఎం క్వాలిటీ సెల్ అధికారులు, కుత్బుల్లాపూర్ సీడీపీఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ములంగూర్ ముద్దు బిడ్డకు కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో సీటు

- పేద కుటుంబం నుంచి ఉన్నత విద్య వైపు అడుగు..
- ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన సంకీర్తన
- పూలే దంపతుల ఆశయాలకు నిలువెత్తు నిదర్శనం
- అభినందించిన జక్కని సంజయ్ కుమార్

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ సాధారణ కుటుంబంలోని విద్యార్థిని తన ప్రతిభతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో ప్రవేశం సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన రానవేణి రాజు కుమార్తె సంకీర్తన ఆంధ్రప్రదేశ్‌లోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో సీటు సాధించడం గ్రామానికి గర్వకారణంగా మారింది. విజయనగరంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో పాల్గొని ఆమె ప్రవేశాన్ని ధృవీకరించుకుంది. సాధారణ ఆర్థిక పరిస్థితుల మధ్య కూడా ఉన్నత విద్య లక్ష్యంగా కష్టపడి ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడంతో గ్రామస్థులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాసన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు, శుభాకాంక్షలు అందుకున్నారు. తన విజయానికి కారణమైన తల్లిదండ్రులు, గురువులకు సంకీర్తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ప్రతి దశలో తనకు కుటుంబ సభ్యుడిలా అండగా నిలిచి, అవసరమైన మార్గదర్శనం అందించిన బీసీ ఆజాదీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సత్యశోధక్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి జక్కని సంజయ్ కుమార్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు విద్య ద్వారా సామాజిక మార్పును సాధించాలనే గొప్ప ఆశయంతో జీవితాంతం పోరాడారని గుర్తు చేశారు. వారు చూపిన బాటలో గ్రామీణ, పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. "ఒక్క విద్యార్థికి ఉన్నత విద్యలో అవకాశం కల్పించడం అంటే ఒక కుటుంబ భవిష్యత్తును నిర్మించినట్లే. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి సరైన మార్గదర్శనం, ప్రోత్సాహం



లభిస్తే దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సులభంగా ప్రవేశాలు సాధించగలరు. అలాంటి విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు. సంకీర్తన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, గ్రామానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ పెద్దలు, విద్యావేత్తలు ఆకాంక్షిస్తూ ఆమెకు అభినందనలు తెలియజేశారు.

# మేడ్చల్ అర్బన్ బీజేపీ అధ్యక్షుడిగా గిరివర్ధన్ రెడ్డి..

### అభినందనలు తెలిపిన కొంపల్లి నేతలు..



**మేడ్చల్, కొంపల్లి, ఆగస్టు 6:(ది క్రైమ్ న్యూస్):** మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గిరివర్ధన్ రెడ్డిని కొంపల్లి బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి రాజిరెడ్డి, కౌన్సిల్ సభ్యుడు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు, జిల్లా నాయకుడు శివాజీ రాజుతో కలిసి గిరివర్ధన్ రెడ్డిని అభినందించారు. ఆయన నాయకత్వంలో జిల్లాలో పార్టీ మరింత బలోపేతమై ప్రజల్లో ఆదరణ పెంపొందించుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జీవన్ రెడ్డి, చక్రధర్, శంకర్ నాయక్, శేషగిరి, అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, యువ మోర్చా నాయకుడు శ్యామ్, కొంపల్లి డివిజన్ బీజేపీ నాయకులు మధు, మహేందర్ సాగర్, శ్రీకాంత్, మురళీకృష్ణ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని జయ శంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జున్ను తింటే ఆ వ్యాధులన్నీ మటాష్.. పరిశోధనల్లో వెల్లడి

శాఖాహారంలో అత్యధిక పోషకాలు ఉండే వాటిల్లో జున్ను ఒకటి. పాలతో తయారుచేసే జున్నులోనో పోషకాలు చేపలు, మాంసంతో సమానంగా ఉంటాయి. 100 గ్రాముల చీజ్‌లో 21.43 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జున్ను తినడం వల్ల శరీరంలోని అనేక వ్యాధులు నయం అవుతాయట. అనేక వ్యాధులకు చీజ్ ఔషధంలా పని చేస్తుందని చెబుతున్నారు.లో ప్రచురించిన యూనివర్శిటీ హాస్పిటల్‌లోని పరిశోధకుల అధ్యయనం.. క్వాషియోర్కర్ వ్యాధికి ప్రోటీన్ లోపంగా కారణంగా పేర్కొంది. ఈ వ్యాధి కారణంగా శరీరం బక్కచిక్కిపోతుంది. ఇది శరీరంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల సంభవిస్తుంది. కాబట్టి ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి జున్ను తినవచ్చు. ప్రోటీన్ లోపం వల్ల ఎముకల బలం తగ్గుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి ప్రమాదానికి దారితీస్తుంది.ఆ తర్వాత క్రమంగా పగుళ్లకు దారితీస్తుంది.

# జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

### చిట్కుల్ గ్రామంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

### ఘన స్వాగతం పలిగిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. గ్రామ ప్రజలు



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్)పఠాన్ చేరు:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలనీ పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్లో నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్, కౌన్సిలర్ వెంకటేష్, ఆంజనేయులు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### బెంగళూరులో జరిగే 11వ జాతీయ ఓబీసీ మహాసభ చరిత్రలో నిలిచిపోతుంది

### దేశవ్యాప్తంగా బీసీల ఐక్యతను చాటుదాం: బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**మిర్యాలగూడ, ఆగస్టు 6, ( ది క్రైమ్ న్యూస్):** బెంగళూరులో ఆగస్టు 7న నిర్వహించనున్న 11వ జాతీయ ఓబీసీ మహాసభ దేశ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు, వాటా పూర్తిగా దక్కే వరకు దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. బీసీల వాటా బీసీలకు దక్కేవరకు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు బీసీ సమాజాన్ని ఏకం చేసి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. బెంగళూరులోని సిటీ యూనివర్సిటీ జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో నిర్వహించనున్న ఈ మహాసభకు దేశంలోని 29 రాష్ట్రాల నుంచి వేలాదిగా బీసీ ప్రతినిధులు, ఉద్యమ నాయకులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. మండల్‌కమిషన్ సిఫారసుల అమలును పార్లమెంటులో ప్రకటించిన చారిత్రాత్మకమైన ఆగస్టు 7ను పురస్కరించుకుని ప్రతి ఏడాది జాతీయ ఓబీసీ మహాసభలను దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 11వ మహాసభను కర్ణాటక రాజధాని బెంగళూరులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మహాసభ ద్వారా దేశవ్యాప్తంగా బీసీల ఐక్యతను చాటడంతో పాటు, మండల్ కమిషన్ ప్రధాన సిఫారసుల పూర్తి అమలు, సామాజిక న్యాయం, విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు జాజుల లింగంగౌడ్ వెల్లడించారు. బీసీ హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన బీసీ సంఘాలు, యువత, ప్రజలకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్

### జియం లు రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్

### అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు



**రామగిరి, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):-** సుమారు నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో ఎప్పటికీ గుర్తు ఉండిపోయే వ్యక్తి తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. గురువారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ ఉద్యమం కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారని, ఆలీగఢ్ విశ్వవిద్యాలయాల్లో ఆర్థిక శాస్త్రంలో విద్యనభ్యసించి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందారని, కాకతీయ విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్, ప్రిన్సిపాల్, వైస్ ఛాన్స్ లర్ గా ఉన్నత పదవులను నిర్వహించారని, విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడుతూ 1952 లో నాన్- ముల్కీ ఉద్యమంలో పాల్గొన్నారని, 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్ఆర్సి కమిషన్ ముందు తెలంగాణ గలాన్ని వినిపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవసరంపై అనేక పుస్తకాలను రచించారని, తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన ఆచంచలమైన కృషి, దృఢ సంకల్పం రాష్ట్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, విభాగతిపతులు రాజారెడ్డి, బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, సి.జె.సురేఖ, అప్సర్ పషా, రవిచరణ్, రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్ తో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ సోలార్ ప్లాంట్‌ను ఆగస్టు 10 లోగా ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**సుల్తానాబాద్, ఆగస్టు 06(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పీఎం కుసుమ్ పథకం కింద నూతనంగా నిర్మించిన 1 మెగావాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాంట్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి ప్రారంభానికి అవసరమైన సాంకేతిక ప్రక్రియలను, కనెక్షన్లను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఆగస్టు 10 నాటికి ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఇటువంటి సోలార్ ప్రాజెక్టులు ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. పనులు వేగంగా పూర్తి చేసే క్రమంలో నాణ్యతా ప్రమాణాలలో ఎలాంటి రాజీ పడకూడదని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాముడు, పీఏసీఎస్ ఛైర్మన్ రాంచందర్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, సీఈవో కోలేటి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెద్దవూర మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ



**నల్గొండ జిల్లా ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** గ్రామాల సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులు, శాఖల వారీగా నిధులపై విస్తృత చర్చ నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పెద్దవూర మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్ (డి.ఈ., ఆర్ అండ్ బి) ఆధ్వర్యంలో మండల స్థాయి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ఆయా శాఖల ద్వారా చేపట్టాల్సిన చర్యలు, శాఖల వారీగా విడుదల కావాల్సిన నిధులు, అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామాల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, పెద్దవూర సహకార బ్యాంకు సొసైటీ ఛైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, ఎంపీడీవో ఉమాదేవి, ఎమ్మార్వో ఖాసీం, ఎంఈఓ తరి రాము పాల్గొన్నారు. అలాగే సర్పంచులు మెండే ముత్యాలు (తుంగతుర్తి), జటావత్ రవి నాయక్ (చింతపల్లి), ఐతబోయిన వెంకటయ్య (పెద్దవూర), పిల్లి ఏడుకొండలు (గర్నెకుంట), సంధ్య మురళి (బట్టగూడెం), బాబు (నిమ్మా నాయక్ తండా), సంతోష్ రావు (పోతునూరు)తోపాటువివిధశాఖలఅధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో గ్రామాల అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు నిర్ణయించారు.

# కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి



**కుత్బుల్లాపూర్, కొంపల్లి, ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని కొంపల్లి సర్కిల్--56 కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. వేణు ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జయశంకర్ చేసిన విశిష్ట కృషిని, విద్యారంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ అల్లం రవికుమార్, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, కొంపల్లి సర్కిల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు...

# 22ఏ భూముల చిక్కుముడి వీడేనా..?

- హైకోర్టు ఆదేశాలతో దరఖాస్తుల పరిష్కారానికి వేగం..
- జిల్లాలో 300 కేసులపై క్షేత్రస్థాయిలో విచారణ..
- వేలాది కుటుంబాలకు ఊరట దిశగా చర్యలు



మేడ్చల్, ఆగస్టు 6 (ది క్రైమ్ న్యూస్): రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్--22ఏ కింద నిషేధిత జాబితాలో నమోదైన భూముల సమస్యలకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు వేగవంతం చేసింది. హైకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల మేరకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో విచారణలు చేపట్టి అర్హులైన భూ యజమానులకు న్యాయం చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఏళ్లుగా నిషేధిత జాబితా కారణంగా రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు, భవన నిర్మాణ అనుమతులు, వారసత్వ బదిలీలు నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేలాది కుటుంబాలకు ఈ నిర్ణయం ఊరటనివ్వనుంది. జిల్లాలో అసైన్డ్ భూములు, గ్రామకంఠం ఇళ్లు, వారసత్వంగా సంక్రమించిన నివాస స్థలాలు, వక్ఫ్ బోర్డు, దేవాదాయ, మిగులు భూములకు సంబంధించిన అనేక ఆస్తులు గతంలో వివిధ కారణాలతో సెక్షన్--22ఏ నిషేధిత జాబితాలో చేరాయి. వీటిలో చాలావరకు రికార్డుల్లో నమోదైన సాంకేతిక లోపాలు, భూ వివరాల నమోదు సమయంలో జరిగిన పొరపాట్లు, పాత రికార్డుల అస్పష్టత వంటి కారణాలే ప్రధానంగా ఉన్నట్లు అధికారులు గుర్తిస్తున్నారు. ఫలితంగా అసలు హక్కుదారులు తమ ఆస్తులపై పూర్తి హక్కులు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. చాలా కుటుంబాలు దశాబ్దాలుగా తమ ఇళ్లలో నివాసం ఉంటూ ఇంటి పన్ను, నీటి పన్ను, విద్యుత్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఆస్తులను విక్రయించలేకపోవడం, పిల్లల పేర్లకు బదిలీ చేయలేకపోవడం, బ్యాంకుల నుంచి గృహ రుణాలు పొందలేకపోవడం, భవన నిర్మాణ అనుమతులు రాకపోవడం వంటి సమస్యలు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి, పేద, బలహీన వర్గాల కుటుంబాలు ఈ సమస్యతో ఎన్నో ఏళ్లుగా నష్టపోతున్నాయి. సెక్షన్--22ఏ సమస్యలపై ఇటీవల హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. వచ్చిన ప్రతి దరఖాస్తును 45 రోజుల్లోగా విచారించి అర్హత ఉన్న వారికి న్యాయం చేయాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే, రికార్డుల్లో జరిగిన పొరపాట్ల కారణంగా నిషేధిత జాబితాలో చేరిన ప్రైవేట్ భూముల విషయంలో నిజమైన యజమానులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం సెక్షన్--22ఏకు సంబంధించిన సుమారు 300 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో అధిక భాగం అసైన్డ్ భూములు, గ్రామకంఠం ఇళ్లు, వారసత్వ నివాస స్థలాలకు సంబంధించినవేనని రెవెన్యూ అధికారులు తెలిపారు. బాధితుల నుంచి అందిన దరఖాస్తుల ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పాత రెవెన్యూ రికార్డులు, పన్ను రశీదులు, మున్సిపల్ రికార్డులు, అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. తహసీల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో ప్రతి దరఖాస్తును విడివిడిగా పరిశీలించి, అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టనున్నారు. పాత అసైన్డ్ భూములు, గ్రామకంఠం ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పడిన నివాస కాలనీల విషయంలో ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక మార్గదర్శకాల ప్రకారం నిర్ణయాలు తీసుకోనున్నారు. రికార్డుల్లోని లోపాల కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపడంపై జిల్లా యంత్రాంగం దృష్టి సారించింది. ఈ ప్రక్రియ పూర్తయితే మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో వేలాది కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. తమ ఆస్తులను చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం, బ్యాంకుల నుంచి రుణాలు పొందడం, వారసత్వ బదిలీలు పూర్తి చేయడం, భవన నిర్మాణ అనుమతులు పొందడం వంటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. అదే సమయంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కూడా ఎలాంటి భంగం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో పరిశీలిస్తామని తెలిపారు. రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి నివేదికలు, అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను పరిశీలించి నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధితులు పూర్తి ఆధారాలతో దరఖాస్తులు సమర్పిస్తే నిర్ణీత 45 రోజుల గడువులో విచారణ పూర్తి చేసి అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించే ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# నకిలీ ఎన్‌వోసిలపై కొనసాగుతున్న విచారణ

### మరో 48 కాలేజీల చిట్టాను అందచేసిన హైడ్రా

### కాలేజీలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం

హైదరాబాద్,ఆగస్ట్6 : ఇంటర్ కాలేజీల నకిలీ ఫైర్ ఎన్‌ఓసీల వ్యవహారంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. మరో 48 కాలేజీల చిట్టాను హైడ్రా అధికారులు పోలీసులకు అందజేశారు. విచారణలో భాగంగా ఒకే తరహాలో నకిలీ ఎన్‌ఓసీలు తయారు చేసినట్లు గుర్తించారు. దాదాపు 56 కాలేజీలు నకిలీ ఎన్‌ఓసీలు సమర్పించినట్లు గుర్తించిన హైడ్రా.. మరో 176 కాలేజీలపై విచారణ జరుపుతోంది. ఐదు అంతస్తులలోపు ఉన్న భవనాల అనుమతుల కోసం ఫైర ఎన్‌ఓసీలను హైడ్రా ఇస్తుంది. ఆఫ్‌లైన్‌లో ఎన్‌ఓసీలు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్‌ఓసీల కోసం హైడ్రాకు దరఖాస్తు చేయకుండానే నకిలీలు సృష్టించి ఇంటర్ బోర్డుకు కాలేజీలు సమర్పించినట్లు విచారణలో వెల్లడైంది. ఒక్కొక్క యూనివర్సిటీకి రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలను కాలేజీ యాజమాన్యాలు ఖర్చుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్‌వోసీల కోసం జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఫైర్ మాజీ డీజీల సంతకాలను ఫోర్జరీ చేసినట్లు గుర్తించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను అదుపులోకి తీసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరిపితే అసలు వాస్తవాలు బయటపడతాయని పోలీసులు భావిస్తున్నారు. హైడ్రా నివేదిక, పోలీసుల విచారణలో బయటపడ్డ అంశాలను ఆధారంగా చేసుకుని కాలేజీ యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఉప్పల్‌లో 190 ఆలయాలకు రూ.56.17 లక్షల బోనాల నిధులు

- చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్, ఆగష్టు 06(ది క్రైమ్ న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ భారీ స్థాయిలో నిధులు మంజూరు చేస్తోందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆలయాలకు మాత్రమే రూ.20 కోట్లకు పైగా బోనాల నిధులు కేటాయించి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పన, ఆలయాల వద్ద మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఏటా మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 190 ఆలయాలకు మొత్తం రూ.56,17,500 విలువైన బోనాల నిధుల చెక్కులను గురువారం ఎంజీఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి సంయుక్తంగా ఆలయ కమిటీల ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఆలయాల వారీగా ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను కమిటీల ప్రతినిధులకు అందజేసి బోనాల ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. అమ్మవారి ఆలయాల్లో జరిగే ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. ఆలయాల వద్ద విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత వంటి ఏర్పాట్ల కోసం సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ఆలయంలో బోనాల వేడుకలు ప్రశాంతంగా, వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఆలయ కమిటీలకు ఎంతో ఉపయోగపడతాయని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఈ నిధులు దోహదపడతాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగను తెలంగాణ ప్రజలందరూ ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఆలయాల అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, కాప్రా మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్‌రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్, స్వర్ణరాజ్ శివమణి, దేవాదాయ శాఖ ఈఓ వెంకన్న, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఖ

# కుషాయిగూడ బస్‌స్టాప్ సమస్యల పరిష్కారానికి మరో కీలక ముందడుగు

- ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ క్షేత్రస్థాయి పరిశీలన..
- బారికేడ్ల తొలగింపునకు చర్యలు..
- ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని మున్సిపల్ అధికారులకు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి



మేడ్చల్, ఆగష్టు 06(ది క్రైమ్ న్యూస్) : కాప్రా సర్కిల్ కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ చేపడుతున్న ప్రయత్నాలకు మరో కీలక ముందడుగు పడింది. బస్‌స్టాప్ పరిసరాల్లో రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు, బస్సులు సక్రమంగా బస్‌స్టాప్ వద్ద ఆగకపోవడం, పాదచారులు రహదారి దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొనడం, ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరగడం వంటి సమస్యలపై అసోసియేషన్ గత కొంతకాలంగా నిరంతరం పోరాటం చేస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తోంది. ఈ సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడంతో పాటు కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ మల్లేష్‌కు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించింది. స్థానిక ప్రజల ఇబ్బందులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, బస్సులు సక్రమంగా ఆగకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇక్కట్లు, రహదారి దాటే సమయంలో ప్రమాదాల ముప్పు తదితర అంశాలను అధికారులకు వివరించింది. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ గురువారం కుషాయిగూడ బస్‌స్టాప్, పోచమ్మగుడి జంక్షన్‌ను స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఏసీపీతో పాటు ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో బస్సుల రాకపోకలు, వాహనాల రద్దీ, బారికేడ్ల ఏర్పాటు, యూటర్న్‌లు, పాదచారుల రాకపోకలను పరిశీలించారు. అనంతరం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న బారికేడ్ల కారణంగా బస్సులు నిర్ణీత ప్రాంతంలో ఆగకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైనే ఎక్కి దిగాల్సి వస్తోందని, దీనివల్ల తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ పేరుతో చేపట్టిన ఏర్పాట్లు ప్రజలకు మరిన్ని ఇబ్బందులు కలిగించకుండా పునఃసమీక్షించాలని కోరారు. అసోసియేషన్ విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్ స్థానికుల రాకపోకలకు ఆటంకంగా ఉన్న కొన్ని బారికేడ్లను వెంటనే తొలగించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల స్పందించి తక్షణ చర్యలు తీసుకున్న ట్రాఫిక్ ఏసీపీకి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అయితే సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కావాలంటే కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు యథావిధిగా ఆగి ప్రయాణికులు సురక్షితంగా ఎక్కి దిగేలా అవసరమైన మార్పులు చేపట్టాలని, మిగిలిన బారికేడ్లను కూడా ట్రాఫిక్ పరిస్థితులకు అనుగుణంగా పునఃసమీక్షించి సవరణలు చేయాలని అసోసియేషన్ కోరింది. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. అదేవిధంగా కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద రోజూ వేలాది మంది రహదారిని దాటుతున్నందున పాదచారుల భద్రత దృష్ట్యా కాలినడక వంతెన (ఫుట్ఓవర్ బ్రిడ్జి) నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాలని అసోసియేషన్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే రహదారి దాటే సమయంలో జరిగే ప్రమాదాలు తగ్గడంతో పాటు ట్రాఫిక్ కూడా మరింత సజావుగా సాగుతుందని పేర్కొంది. ఈ అంశాన్ని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, ఆర్టీసీ తదితర శాఖలు సమన్వయంతో పరిశీలించి త్వరితగతిన అమలు చేయాలని కోరింది. కుషాయిగూడ ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ట్రాఫిక్ నిర్వహణలో శాశ్వత మార్పులు తీసుకురావడమే తమ లక్ష్యమని, స్థానికుల ప్రయోజనాల కోసం భవిష్యత్తులో కూడా అవసరమైతే ఉద్యమాలు, వినతిపత్రాలు, అధికారులతో సమావేశాలు కొనసాగిస్తామని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు.

# నర్సరీ సాగుపై రైతులకు అవగాహన

### ప్రతి నర్సరీ లైసెన్స్ పొందాలని అధికారుల సూచన

ఖమ్మంఖమ్మం,ఆగస్ట్6 : ప్రతి నర్సరీకి లైసెన్స్ తప్పనిసరి కలిగి ఉండాలని ఖమ్మం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి వి.మధుసూదన్ అన్నారు. నర్సరీ సాగు చట్టం 2017పై గురువారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా డిహెచ్ఎస్ఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీ యజమానులు, సాగు రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని ఉద్దేశంతో 2017లో నర్సరీ యాక్టివ్ తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రకారం నర్సరీ నిర్వాహకులు విత్తనాల ఎంపిక నుంచి మార్కెటింగ్ వరకు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. నర్సరీ షెడ్లు ఏర్పాటు విత్తన రసీదులు, క్రయవిక్రాలకు సంబంధించిన రికార్డులు, నర్సరీ లైసెన్స్, రెన్యువల్ వివరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం నర్సరీ యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎల్ నినో ప్రభావం కొనసాగుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో మిర్చి సాగుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటల సాగు చేస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఉద్యాన అధికారి పి అపర్ణ, హెచ్ ఇ ఓ విజయలక్ష్మి తోపాటు పలువురు నర్సరీ యజమానులు, సాగు రైతులు పాల్గొన్నారు.

# 'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థుల ఆందోళన

### విద్యార్థుల కోరిక మేరకు టీచర్‌ను రప్పించిన ఎంఇవో

ఖమ్మం,ఆగస్ట్6 : 'మా టీచర్ మాకే కావాలి' అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు గురువారం ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల ఉన్నత పాఠశాల గేటుకు తాళం వేసి చేపట్టిన ఆందోళనకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. ఆందోళన విషయం తెలుసుకున్న ఎంఈఓ మురళీమోహన్‌రావు పాఠశాల వద్దకు చేరుకుని విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో జరిగిన పరిణామాలపై చర్చించిన ఎంఈఓ పొరపాటు జరిగిందని అంగీకరించినట్లు ఆందోళనకారులు తెలిపారు. అనంతరం సోషల్ ఉపాధ్యాయురాలు స్రవంతిని తిరిగి రేమిడిచర్ల ఉన్నత పాఠశాలకు పిలిపించి, అక్కడే విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధన కొనసాగించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్రవంతి రేమిడిచర్ల పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు బోధిస్తున్నారని, ఆమెను ఇతర పాఠశాలకు కేటాయించడంతో విద్యార్థుల చదువుకు ఇబ్బందులు ఏర్పడతాయని తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ డిమాండ్‌పై అధికారులు సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించినట్లు తెలిపారు. ఈ నిర్ణయంపై అంతా హర్షం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించిన ఎంఈఓకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవేపై కారు ప్రమాదం

### ప్రమాదంలో తల్లీ కొడుకు దుర్మరణం

ఖమ్మం : ఖమ్మం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ హైవేపై దంసలాపురం సమీపంలోని మున్నేరు వంతెన వద్ద గురువారం ఉదయం చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో తల్లి, కొడుకు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో వాహనం నడుపుతున్న వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడి పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతులు చింతకాని మండలం గాంధీనగర్ గ్రామానికి పాపబత్తిని సుజాత (38), పాపబత్తిని పవన్ కుమార్ (17) వారుగా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీనగర్‌కు చెందిన పాపబత్తిని నరసింహారావు అనే వ్యక్తి తన భార్య, కొడుకుతో కలిసి హైదరాబాద్‌కు కారులో బయల్దేరారు. మున్నేరు వంతెన పై నుండి ప్రయాణం చేస్తున్న సమయంలో హైదరాబాద్ వైపు నుండి వస్తున్న డీసీఎంను అదుపుతప్పి బలంగా ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో సుజాత, పవన్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన నరసింహారావును ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి విచారణ చేపట్టారు.

# దామచెరువు తూము సమస్యపై ఆందోళన

### వెంటనే పరిష్కరించిన ఇరిగేషన్ అధికారులు

నిజామాబాద్,ఆగస్ట్6 : నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని దామరచెరువు తూము షట్టర్ సమస్యను ఇరిగేషన్ అధికారులు ఎట్టకేలకు పరిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు దామరచెరువు దుస్థితిపై ఆందోళన చేపట్టి నిరసన చేపడుతుండడంతో ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించారు. ఇరిగేషన్ డిఈ మొహమ్మద్ రఫీ, ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ సిబ్బంది, లష్కర్లు చెరువు వద్దకు చేరుకుని తూము షట్టర్ పరిశీలించారు. తూములో కురుకపోయిన షెట్టర్ ను జేసీబీ యంత్రాలతో షట్టర్ బయటకు తీసి పనులు చేపట్టారు. ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు స్పందించి దామరచర్ల కురుకు పోయిన షట్టర్ పైకి లేపడంతో పాటు ఆయకట్టు రైతులకు సాగునీరు వచ్చేలా ఏర్పాటు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. సుమారు నాలుగు గంటల పాటు జేసీబీ యంత్రాలతో ఇరిగేషన్ అధికారులు ప్రయత్నించి తూము షట్టర్ సమస్యను పరిష్కరించారు.




# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

## ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు. గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.

# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పదుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పదుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది.భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.






# కింగ్ జాకీ క్వీన్..మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం


ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ౦౦౦




# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం

నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది  అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.






# తండ్రి నాగబాబుతో వరుణ్ తేజ్ బరి

కూతురు నీహారికి నిర్మాతగా యదువంశీ మూవీ
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' ఆగస్టు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ముందు చిత్రబృందం జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుండగా, తాజాగా ఓ ఇంటర్వ్యూలో వరుణ్ తేజ్ తన తదుపరి సినిమా గురించి ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. తొలిసారిగా తన తండ్రి నాగబాబుతో కలిసి ఒకే సినిమాలో నటించబోతున్నట్లు ప్రకటించారు. నాగబాబు నటుడిగా చిరంజీవి, పవన్ కళ్యాణ్, రామ్ చరణ్, సాయిధరమ్ తేజ్ సహా మెగా కుటుంబానికి చెందిన పలువురు హీరోలతో కలిసి నటించారు. అయితే ఆశ్చర్యకరంగా తన కుమారుడు వరుణ్ తేజ్‌తో మాత్రం ఇప్పటివరకు పూర్తి స్థాయి సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకోలేదు. గతంలో 'హ్యాండ్స్ అప్' సినిమాలో వరుణ్ తేజ్ చిన్ననాటి పాత్రలో కనిపించినప్పటికీ, తండ్రీకొడుకుల మధ్య ఒక్క కాంబినేషన్ సీన్ కూడా లేదు.ఇప్పుడు ఆ లోటును 'బరి' సినిమా భర్తీ చేయనుంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్, నాగబాబు కలిసి నటించడమే కాకుండా, ఇద్దరి మధ్య కీలకమైన కాంబినేషన్ సీన్లు కూడా ఉంటాయని వరుణ్ వెల్లడించారు. తండ్రితో కలిసి నటించడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభూతిగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇక 'బరి' చిత్రాన్ని నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల నిర్మిస్తున్నారు. 'కమిటీ కుర్రాళ్లు' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యదు వంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల కాలికి గాయం కారణంగా విశ్రాంతి తీసుకున్న వరుణ్ తేజ్, పూర్తిగా కోలుకున్న తర్వాత 'బరి' షూటింగ్ ప్రారంభం కానుందని తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com